విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య
www.suryaa.news



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

21-1-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 141

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా

- పార్టీ కార్యాలయంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ
- హాజరైన ప్రధాని మోదీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ
- సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థానానికి ఎదగడం బిజెపిలోనే సాధ్యం
- వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగ ప్రసంగం
- నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం

**న్యూఢిల్లీ , ప్రభాత సూర్య:** భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు. నితిన్ నబిన్ ఎన్నికైనట్లు పత్రాన్ని డాక్టర్ కె.లక్ష్మణ్ అందచేశారు.

2లో



## చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం

## ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యం

### భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తోడ్పాటు

- తెలంగాణతో కలిసి పనిచేస్తామన్న యూఏఈ
- రేవంత్‌తో మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ భేటీ
- ఆసక్తి కనబర్చిన రాయల్ ఫిలిప్స్
- హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై చర్చ
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామ్యం
- సౌదీ పారిశ్రామిక సంస్థ 'ఎక్స్ పర్టైజ్' ఆసక్తి
- సిఎం రేవంత్‌తో ప్రతినిధి బృందం చర్చలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో తెలంగాణతో భాగస్వామ్య మయ్యేందుకు ప్రముఖ హెల్త్ టెక్ సంస్థ రాయల్ ఫిలిప్స్ ఆసక్తి చూపింది. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు అవకాశాలపై కూడా చర్చించేందుకు ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక వేదిక-2026 వార్షిక సమావేశాల్లో భాగంగా స్విట్జర్లాండ్‌లోని



2లో



## సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది సమాన వాటా

- దానిని ఎటిఎంలా వాడుకున్న రెండు పార్టీలు
- నైనీ బ్లాక్ వివాదం మీడియాలో వచ్చిన తరవాతే రద్దు
- ఈ వ్యవహారంపై సిబిఐ విచారణ చేయించాలి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్

## యూరియా యాప్‌పై కేంద్రం ప్రశంసలు



- ఖరీఫ్ కల్లా అన్ని జిల్లాలలో యాప్ సేవలు అమలు
- సేంద్రియ, ఆర్గానిక్ వ్యవసాయాలు చేసేలా రైతులను ప్రోత్సహించాలి
- ఆర్గానిక్ పంటలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా త్వరలో సర్టిఫికేషన్ యాప్
- అన్ని కమిటీలలో రైతుల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్ ను కేంద్ర ఫెర్టిలైజర్ శాఖ అభినందించిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. వచ్చే ఖరీఫ్ కల్లా ఈ యాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి తేవాలని అన్నారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేషన్ మరియు హార్టికల్చర్ శాఖల పురోగతిపై వ్యవసాయశాఖ సెక్రటరి మరియు ఆయా శాఖల డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం

2లో

## పెట్టుబడులే లక్ష్యంగా చంద్రబాబు కృషి

- పలు సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు
- క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ పై ఐబీఎం సీఈవోతో చర్చ
- మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు
- యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ

**అమరావతి, ప్రభాత సూర్య:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు బిజీగా ఉన్నారు. దావోస్ పర్యటనలో చంద్రబాబు పలు కీలక భేటీల్లో పాల్గొన్నారు. దావోస్‌లో చంద్రబాబు స్పెషల్

2లో

## సిట్టు..లట్టు..పొట్టుకు భయపడం



- సిట్ ఎన్నిసార్లు పిలిచినా వెళ్తాం
- ఫోన్ ట్యాపింగ్‌లో నిరాధార ఆరోపణలు
- సింగరేణి వ్యవహారంతో దృష్టి మరల్చే కుట్ర
- దాదాపు 7 గంటలపాటు ప్రశ్నించిన సిట్
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** కేసులు, అరెస్టులు మాకు కొత్త కాదని.. ఎన్ని కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిట్టు, లట్టు, పొట్టుకు మేం భయపడమని.. సిట్ ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వెళ్తానని స్పష్టం చేశారు. మంగళవారం ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నాపై నిరాధార ఆరోపణలు చేశారని.. విచారణ పేరుతో సమయం వృధా చేశారని అన్నారు. నోటీసులు వస్తే పారిపోమని.. ఎన్ని విచారణలు అయినా ఎదుర్కొంటామన్నారు.

## మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

- మహిళలకు ఉచిత ప్రయాణం యధాతథం
- 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి




**హైదరాబాద్, ప్రభాత సూర్య:** మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలంగాణ రవాణాశాఖ

2లో

## ఫోన్ ట్యాపింగ్ దోషులకు శిక్ష తప్పదు

- చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే డ్రామాలు
- కెటిఆర్, హరీష్ రావుల తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్

**కామారెడ్డి, ప్రభాత సూర్య:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతటి వారున్నా శిక్ష తప్పదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎవరున్నా విచారణ జరుగుతుందని అన్నారు. ఈ కేసుపై ఆయన స్పందించారు.



# సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది సమాన వాటా

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య:** సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లది సమాన పాత్ర ఉందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగరేణిలోని నైని బ్లాక్ వివాదంపై సీబీఐ లేదంటే ఏదైనా సంస్థతో దర్యాప్తు జరపాలన్నారు. ఇది ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య జరిగిన గొడవల వలనే బయటకు వచ్చింది. మీడియాలో వచ్చిన తర్వాతే నైని బ్లాక్ టెండర్లు రద్దు చేశారు. అంతకు ముందు టెండర్లు ఎందుకు రద్దు చేయలేదో భట్టి బయట పెట్టాలని ఆయన అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. నైని బ్లాక్ వ్యవహారంలో పారదర్శకత లేదు. సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్ పాత్ర ఉంది. రాష్ట్రమంతా నైని కోల్ బ్లాక్ గురించి మాట్లాడుతున్నారు. సింగరేణిలో ఎప్పుడూ కూడా రాష్ట్ర ప్రభుత్వం వాటా అధికంగా ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి లాభాల్లో ఉంది. నైని కోల్ బ్లాక్ అంశంతో సీఎం, డిప్యూటీ సీఎం మధ్య వివాదాలు బయటపడ్డాయి. మంత్రులు బంధువులకు కోల్ బ్లాక్ కేటాయించే ప్రయత్నం చేశారు. కిషన్ రెడ్డికి లేఖ రాసే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదు. బీఆర్ఎస్ సుద్ద పూసేమీ కాదు. నైని బ్లాక్‌లో ఎవరికి ఎంత ముట్టిందో చెప్పాలి. సింగరేణిలో కమిషన్ కింద కోట్లు సంపాదిస్తున్నారని రామచంద్రరావు తెలిపారు. కాంగ్రెస్ మంత్రుల మధ్య తగాదాలు అవుతున్నాయి. వారి వారి బంధువులకు కాంట్రాక్టులకు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్‌లో ఆస్తుల పంచాయతీ నడుస్తోంది. హరీష్ రావుకు ఒకటే చెప్తున్నా.. సుద్దపూస మాటలు మాట్లాడొద్దు. రాష్ట్రాన్ని మొదట భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్.. దాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోంది. సింగరేణి ఉద్యోగులకు, ప్రజలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి. స్టేట్ గవర్నమెంట్‌లో సిట్, ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఉన్నాయి. వాటితో కూడా విచారణ జరిపించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల అవినీతి, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై కూడా అవినీతి విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం మొత్తం రూ .లక్ష 30 వేల కోట్లు ఖర్చు చేశారు . కాళేశ్వరం ం÷ుఓ గా మారిందని మేము కూడా చెప్పాం. ఫోన్ ట్యాపింగ్ కేసు రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ కేసులో చాలా మంది అధికారులను అరెస్ట్ చేసినా.. రాజకీయ నాయకులను మాత్రం అరెస్ట్ చేయలేదు. ఇంకా ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ మాత్రమే చేస్తున్నారు. హరీష్ రావును సిట్ ఎందుకు పిలవలేదు. వారి ప్రభుత్వంలోనే ఫోన్ ట్యాపింగ్ చేశారు. సీబీఐని రాష్ట్రంలోకి రానివ్వమని బీఆర్ఎస్ గతంలో జీవో తెచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా ఆ జీవోను ఇంకా ఎత్తివేయలేదు. ఈడీకి ఎలాంటి అనుమతి అవసరం లేదు.. వాళ్ళు విచారణ చేయొచ్చని రామచంద్రరావు పేర్కొన్నారు. తెలంగాణలో సింగరేణి సంస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన సొంత ఆస్తిలా వాడుకుందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని బీజేపీ నేత రామచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై స్పందిస్తూ, కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు 'షాడో బాక్సింగ్' చేస్తున్నాయని రామచందర్ రావు ఆరోపించారు. రెండేళ్ల నుంచి విచారణ జరుగుతున్నా, కేవలం అధికారులనే అరెస్ట్ చేస్తూ రాజకీయ నాయకులను ఎందుకు కాపాడుతున్నారని ఆయన ప్రశ్నించారు.

# చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** వాహన చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది. వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కాగా.. గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. కొద్దిరోజుల క్రితం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్-అలైవ్ పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు పోలీసులు చలానాలు వేయగానే.. వారి బ్యాంకు ఖాతా నుంచి ఆ మొత్తం ఆటోమెటిక్‌గా చెల్లింపు జరిగిపోయేలా సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు.

# ఫోన్ ట్యాపింగ్ దోషులకు శిక్ష తప్పదు

సిట్ విచారణపై హరీశ్ రావు, కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ మండిపడ్డారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు అతిపెద్ద నేరమని వ్యాఖ్యానించారు. టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ తమ ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. తన ఫోన్, షబ్బీర్ అలీ సహా చాలామంది ఫోన్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మహేష్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలపై రాజకీయ వేధింపులకు పాల్పడే ఉద్దేశం సీఎం రేవంత్ రెడ్డికి లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంకోసారి ఇలాంటివి జరగకుండా చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. అలాగే బీజేపీపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. రాముడి, హిందు దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందని.. ఎక్కడ ఎన్నికలు వచ్చిన అక్కడ హిందు, ముస్లింలకు బీజేపీ గొడవలు పెడుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేవలం ఓట్ల కోసమే బీజేపీ నాయకులు జైశ్రీరాం అంటున్నారని విమర్శించారు. తనకు ఓటేసి గెలిపించిన ప్రజల కష్ట సుఖలను గాలికి వదిలేసి కేవలం ఓట్ల కోసమే నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పని చేస్తున్నాడని దుయ్యబట్టారు. నిరుపేద ప్రజలకు ఉపాధిని కల్పించాలనే సదుద్దేశంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం కరెక్ట్ కాదన్నారు. గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ జనవరి 26 తరువాత ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్రంలోని మోడీ సర్కార్ పని చేస్తోందని నిప్పులు చెరిగారు.

# బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య:** భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు. నితిన్ నబిన్ ఎన్నికైనట్లు పత్రాన్ని డాక్టర్ కె.లక్ష్మణ్ అందచేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారత్ మాతాకీ జై అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. 'ముందుగా మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక సాధారణ కార్యకర్తనైన నన్ను పార్టీలోనే అత్యంత ఉన్నతమైన పదవికి చేరేలా చేశారు. నేను మీకు తలవంచి నమస్కరిస్తున్నాను' అని అన్నారు.జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా.. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటుపడుతున్న తీరును సాధారణ కార్యకర్తలమైన తాము గమనిస్తూనే ఉన్నామన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము



మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్‌కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు. ప్రజల ఎమోషన్స్‌తో కనెక్ట్ అయ్యే వారే గొప్ప నాయకులు అవుతారని నాకు అప్పుడు అర్థమయింది' అని చెప్పారు. సందర్భంగా నితిన్ నబీన్ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రభుత్వం తిరుప్పరన్కుంద్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు. సోమనాథ్, రామ సేతు, ఇతర చిహ్నాల గురించి మాట్లాడితే ప్రతిపక్ష పార్టీలు అసహనానికి గురవుతాయని అన్నారు. రామసేతు లేదు అనే వారికి, కార్తీగై దీపం పండుగను అడ్డుకునే వారికి భారత రాజకీయాల్లో చోటులేదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబీన్‌ను ప్రశంసించారు. ఇప్పుడు నబీన్ తనకు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నబీన్ తనకు బాస్ అని, తాను సాధారణ పార్టీ కార్యకర్త అని వ్యాఖ్యానించారు. 'భాజపాలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. భాజపాలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగానే ఉంటాయి. దేశసేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. గతంలో ఆడ్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. అందరి కృషితోనే మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. భాజపాలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారతాయి.. లక్ష్యం మారదు. నాయకత్వం మారినా.. మన గమ్యం మారదు. భాజపా చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని మోదీ అన్నారు.

45 ఏళ్ల నితిన్ నబీన్ కమల దళపతిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. పార్టీ చరిత్రలోనే చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ఆయన సాధించారు. ఉమ్మడి బిహార్ నుంచి పార్టీ అధ్యక్ష స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ నిలిచారు. ప్రమాణ కార్యక్రమానికి పలు రాష్ట్రాల నేతలు, ఎంపిలు, కేంద్రమంత్రులు హాజరయ్యారు.

(మొదటి పేజీ తరువాయి)

## ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యం

దావోస్‌లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఫిలిప్స్ గ్లోబల్ నాయకత్వంతో భేటీ అయ్యారు. రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ గ్లోబల్ హెడ్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఏఐ రంగంలో తెలంగాణ చేపడుతున్న కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన 'తెలంగాణ నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-2030' గురించి ప్రతినిధి బృందం వివరించింది. 2030 నాటికి 250 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఆర్థిక వ్యవస్థ నిర్మించడమే ఈ విధాన లక్ష్యమని, మెడికల్ ఎలక్ట్రానిక్స్ సహా అనుబంధ రంగాలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు.÷ఖఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఔషధ తయారీ, పరిశోధనాభివృద్ధి (ఆర్ అండ్ డీ) రంగాల్లో ప్రపంచ స్థాయి, స్థిరమైన పారిశ్రామిక క్లస్టర్‌ను తెలంగాణలో నిర్మిస్తున్నామని చెప్పారు.

# సిట్టు..లట్టు..పొట్టుకు భయపడం

ప్రత్యేక తెలంగాణ కోసం సమైక్య రాష్ట్రంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నామని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే కేసులు పెడుతున్నారని.. కేసులు, అరెస్టులు మాకు కొత్తేమి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలకు నిలయంగా మారిందని.. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సింగరేణిలో వేల కోట్ల రూపాయల కుంభకోణానికి తెరతీశాడని.. ఈ స్కామ్‌ను బట్టబయలు చేసినందుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొగ్గు స్కాంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తనను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారు.. ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. దమ్ముంటే నన్ను విచారణ చేసినప్పుడు తీసిన వీడియో బైట పెట్టాలని.. అంతే కానీ చిల్లర లీకులు ఇవ్వొద్దని అన్నారు. ఇది లీకుల ప్రభుత్వం, స్కాముల ప్రభుత్వమని విమర్శలు గుప్పించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు ముందే ఉన్నాయన్నారు. ఇదిలావుంటే ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు విచారణ ముగిసింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దాదాపు 7 గంటల పాటు సిట్ అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్ రావు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. విచారణ ముగిసిన తర్వాత జూబ్లీహిల్స్ పీఎస్ నుంచి నేరుగా ఆయన తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు కావాలని సోమవారం హరీష్ రావుకు సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. సిట్ నోటీసుల మేరకు మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లోని సిట్ కార్యాలయంలో ఆయన విచారణకు హాజరయ్యారు. సిట్ చీఫ్ సజ్జనార్ నేతృత్వంలో దాదాపు ఏడు గంటల పాటు అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీ పాత్ర ఏంటి..? ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేయించారని సిట్ ఆయనను ప్రశ్నించినట్లు సమాచారం. సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలోనే హరీశ్ రావును సిట్ విచారిస్తున్నట్టు తెలిసింది. చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హరీశ్ రావు అనుచరులను పంజాగుట్ట పోలీసులు గతంలోనే అరెస్ట్ చేశారు. సిట్ కూడా వారి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేసినట్టు తెలిసింది. ఐ న్యూస్ మాజీ ఎండీ శ్రవణ్ రావుతో కలిసి హరీశ్ రావు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్టు సిట్ ఆధారాలు సేకరించింది. ఈ క్రమంలోనే హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసింది. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సహా నిందితులైన మాజీ పోలీస్ అధికారుల వాంగ్మూలాలు, టెలికం సర్వీస్ ప్రొవైడర్ల నుంచి అందిన 618 నంబర్లకు చెందిన ఫోన్ ట్యాపింగ్ లిస్ట్ ఆధారంగా సిట్ దర్యాప్తు చేస్తున్నది.

# యూరియా యాప్‌పై కేంద్రం ప్రశంసలు

మరియు తెలంగాణ విజన్ 2047 కార్యాచరణ ప్రణాళికలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నప్పటికి, మార్కెట్లో నకిలీ ఆర్గానిక్ లేబుల్లతో నకిలీ ఉత్పత్తులు చలామణీ అవుతున్నందున నిజమైన ఆర్గానిక్ పంటలు పండించే రైతులకు నష్టం చేకూరుతుందని మంత్రిగారు అన్నారు. ఇందుకోసం వ్యవసాయశాఖ ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇచ్చే విధంగా ఒక యాప్ తీసుకురానుందని అన్నారు. ఈ యాప్ ద్వారా కొనుగోలుదారు తాను కొనబోయే ఉత్పత్తి ఎక్కడ, ఏ రైతు, ఎలా పండించాడో తెలుసుకుంటాడని అన్నారు. అదేవిధంగా అగ్రివర్సిటీలలోని ఖాళీ ప్రదేశాలలో ఆర్గానికి పంటలు పండించి, అక్కడే స్టాల్స్ పెట్టి అమ్మిన్లటైతే రైతులు ఆర్గానిక్ పంటలవైపు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ÷ూష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ఇప్పటికే 50 కోట్లు ఖర్చు చేశామని, ఇంకా 50 కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు రైతులకు కావాల్సిన యంత్రాలు మార్కెట్ ధరలకే లభించేలా, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా రైతులకు చేరేలా నిబంధనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పట్టించుకోని కేంద్ర ప్రాయోజిత పథకాలను తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలనుసారం ఒకొక్కటిగా పునరుద్ధరిస్తోందని, అందులో భాగంగా ఈ సంవత్సరం వివిధ పథకాల క్రింద ఇప్పటికే రూ.500 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి పైసను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని, కేంద్రం నుంచి వచ్చే ఒక్క పైసా కూడా వృథాగా తిరిగి వెళ్లకూడదని అధికారులకు సూచించారు. చ్చే ఖరీఫ్ నాటికి పెద్దమొత్తంలో యూరియా బఫర్ స్టాక్ లను నిల్వలో ఉంచుకోవాలని, భవిష్యత్తులో యూరియా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, రైల్వే రేక్ పాయింట్లను కూడా ఎరువుల పంపిణీకి తగ్గట్లుగా ఉండేలా, మరికొన్ని రైల్వే రేక్ పాయింట్లను అదనంగా ఏర్పాటు చేసేవిధంగా రైల్వే అధికారులను కోరాలని సూచించారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేడారానికి వెళ్లే మహిళలకు సైతం ఉచిత ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా శాఖ నుంచి 10, 441 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకు ఆర్టీసీ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఆర్టీసీ ఈడీలు, ఆర్ఎంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మేడారం విధుల్లో 7వేల మంది డ్రైవర్లు - 18 మంది కండక్టర్లు, 800 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 28వ తేదీ నుంచి 1వ తేదీ వరకు స్పెషల్ బస్సులు నడుపుతామని చెప్పుకొచ్చారు. మేడారం వెళ్లేటప్పుడు బస్సులు నిండుతాయని... వచ్చేటప్పుడు ఖాళీగా బస్సులు వస్తాయని తెలిపారు. వన్ వేలో బస్సులు ఖాళీగా వెళ్తాయి కాబట్టి... రెగ్యులర్ ఛార్జీల కంటే 50శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తారని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# పెట్టుబడులే లక్ష్యంగా చంద్రబాబు కృషి

అట్రాక్షన్గ్‌ఆ నిలిచారు. గతంలో తనతో ఉన్న ఉన్న పరిచయాలతో ఆయన పలు కంపెనీల ప్రతినిధులతో వెంటవెంటనే చర్చలు మొదలు పెట్టారు. పెట్టుబడులే లక్ష్యంగా వివిధ సంస్థల అధినేతలతో భేటీ వరుస భేటీలు అయ్యారు. ఐబీఎం ఛైర్మన్, సీఈవో అర్వింద్ కృష్ణ.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుపై ఐబీఎం సీఈవోతో చర్చించారు. క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని చంద్రబాబు ఆయనను కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సీఈవో సానుకూలం గా స్పందించారు. కృత్రిమ మేధ (ఏఐ)లో భారత్‌లోని 50 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని ఐబీఎం నిర్ణయించింది. ఏపీలో 10 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఎం చంద్రబాబుతో గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ భేటీ అయ్యారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. జాప్యం లేకుండా డేటా సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలని సీఎం కోరారు. ఇకపోతే యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ అయ్యారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు, ఏపీ-యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్య బలోపేతంపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా

ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్‌లో యూఏఈతో కలిసి పనిచేసేందుకు అంగీకారం కుదిరింది. యూఏఈకి చెందిన 40 సంస్థలు ఏపీలో ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామని అల్ మార్రీ పేర్కొన్నారు. ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చ జరిగింది. పునరుత్పాదక శక్తి, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు. ఇకపోతే వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పారిశ్రామికవేత్తలతో భారత పరిశ్రమల సమాఖ్య బ్రేక్ ఫాస్ట్ సెషన్ నిర్వహించింది. ఈ సెషన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, మాస్టర్ కార్డ్ సీఏవో, కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ సహా పలు విదేశీ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ కేంద్రంగా అభివృద్ధి-ఏపీ సానుకూలతలపై సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇంధనం, డిజిటల్ ఇన్‌ఫ్రాలో పెట్టుబడులపై నెలకొన్న అవకాశాలపై చర్చ చేపట్టారు. లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులకు సంబంధించి అవకాశాలపై చర్చించారు.

# రాంబాబును భారీ మెజారిటీతో గెలిపించాలి

## వచ్చే నెలలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

## 6వ వార్డు బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో నల్లమోతు సిద్దార్థ





**మిర్యాలగూడ /ప్రభాత సూర్య:** మిర్యాలగూడ పట్టణంలో 6వ వార్డు- ఇందిరమ్మ కాలనీ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న గిరిజన ముద్దుబిడ్డ, విద్యావంతుడు, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వ్యక్తిగత సహాయకుడు (పీఏ) భూక్య రాంబాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ పిలుపునిచ్చారు. మంగళవారం 6వ వార్డు- ఇందిరమ్మకాలనీ మాజీ కౌన్సిలర్ సాధినేని ప్రవంతి శ్రీనివాస రావు అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో నల్లమోతు సిద్దార్థ పాల్గొని మాట్లాడారు. గత 10 సంవత్సరాలుగా నల్లమోతు భాస్కర్ రావు పీఏ గా విధులు నిర్వర్తిస్తున్న రాంబాబుకు మిర్యాలగూడ పట్టణ ప్రజలతో పాటు కార్యకర్తలు, నేతలతో అనుబంధం ఉన్నదని అన్నారు. ప్రజా సేవ చేయాలనే చిత్తశుద్ధి, ధృఢ సంకల్పం, అంకిత భావంతో నిస్వార్థంగా పని చేసే గొప్ప మనసున్న రాంబాబు మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ముందుకొచ్చారని అన్నారు. ఇందిరమ్మ కాలనీలో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలనే దృక్పథం ఉన్న రాంబాబు ను వార్డు ప్రజలు అత్యధిక మెజారిటీతో ఓట్లు నమోదు చేసి ఆశీర్వదించాలని కోరారు. రానున్నది మన ప్రభుత్వమేనని నల్లమోతు సిద్దార్థ ధీమా వ్యక్తం చేశారు. బీఆరచవతీచస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేసి రాంబాబు గెలుపులో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే రాంబాబు ను కారు గుర్తుపై గెలిపించుకోవాలని సిద్దార్థ కోరారు. కార్యక్రమంలో బీఆరచవతీచస్ పార్టీ 6వ వార్డు అధ్యక్షులు సుంకోజు మురళీ చారి, పులిపలుపుల శ్రీనివాస్ గౌడ్, షేక్ ఫయాజ్, మెరుగు రాజు యాదవ్, వెంకటేశ్వర్లు,యాదగిరి రాజు,రామా చారి,వర్కాల సురేష్,సుధాకర్,నాగేశ్వర రావు, వెంకన్న,కావలి వెంకన్న,ఇస్లావత్ రమేష్ నాయక్, ఇక్బాల్,మోహన్ రెడ్డి,రమేష్ చారి,రఘురామయ్య, మహిళా విభాగం నాయకులు కవిత, మంజుల, పుష్ప, ఆదిలక్ష్మి, ధనలక్ష్మి,అనంతమ్మ, పద్మ, అఖిల, అండాలు, అంజమ్మ, మణెమ్మ, నాగమణి, లలిత, శ్రావణి, అరుణ, యువజన నాయకులు, కార్మిక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి ప్రేరణతో అద్భుత డిజైన్లు

## ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న ఐఐటీ హైదరాబాదు అధ్యాపకుడు డాక్టర్ ప్రభాత్ కుమార్






**పటాన్చెరు జనవరి 20 ప్రభాత సూర్య:** మండలం లోని ప్రకృతి, భౌతికశాస్త్రం నుంచి ప్రేరణ పొందిన ఆప్టిమైజేషన్ సూత్రాలు తక్కువ ఖర్చుతో కూడుకున్న, సమర్థవంతమైన నిర్మాణ డిజైన్లకు దారితీస్తాయని ఐఐటీ హైదరాబాదులోని మెకానికల్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభాత్ కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'టోపాలజీ ఆప్టిమైజేషన్: సిద్ధాంత, ఆచరణ' అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఇంజనీరింగ్ డిజైన్, దాని సైద్ధాంతిక పునాదులు, ఆచరణాత్మక ఔచిత్యాన్ని డాక్టర్ ప్రభాత్ వివరించారు. ఏరోస్పేస్, ఆటోమోటివ్ ఇంజనీరింగ్ లో వాస్తవ-ప్రపంచ వినియోగాన్ని కూడా ప్రస్తావించడంతో పాటు, తగ్గిన పదార్థ వినియోగం, తక్కువ కార్యాచరణ ఖర్చులు, మెరుగైన సౌందర్యం అవసరమన్నారు. ప్రఖ్యాత ఇంజనీర్ రాబర్ట్ లె రికోలైస్ ను ఉటంకిస్తూ, 'నిర్మాణ కళ అనేది రంధ్రాలను ఎక్కడ పెట్టాలో తెలుసుండాలని' డాక్టర్ ప్రభాత్ వ్యాఖ్యానించారు. ఇది నిర్మాణ పనితీరులో మెటీరియల్ లేఅవుట్, కనెక్టివిటీ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తుందని చెప్పారు. కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ రామశాస్త్రి వడాల అతిథిని స్వాగతించి, సత్కరించారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని పరిచయం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ నికుల్ జాని వందన సమర్పణ చేశారు.

# అరైవ్ అలైవ్--2026 రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ ప్రభాత సూర్య:** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో " అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు, యువత, ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ బస్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా అనేక మంది రోడ్డు ప్రమాదాల్లో గాయపడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా పరిధిలో గత సంవత్సరం నమోదైన గణాంకాల ప్రకారం జిల్లాలో సుమారు 900 నుంచి 950 వరకు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, అందులో దాదాపు 360 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ మరణాల్లో సుమారు 90 శాతం మంది ద్విచక్ర వాహనదారులే కాగా, వారిలో హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణమని వెల్లడించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఎంతో ఎక్కువగా ఉంటుందని, హెల్మెట్ అనేది కేవలం ట్రాఫిక్ నిబంధన మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత కీలకమైన సాధనమని స్పష్టం చేశారు. అలాగే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, మొబైల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయడం, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటి అంశాలను ఎస్పీ వివరించారు. ఇవన్నీ నియంత్రిస్తే ప్రమాదాల శాతం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండకముందే వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని అన్నారు. అలాగే మద్యం సేవించి వాహనం నడిపితే కేవలం డ్రైవర్?కే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తే తాము సురక్షితంగా ఉండటమే కాకుండా, ఇతరుల ప్రాణాలను కూడా కాపాడిన వారవుతామని అన్నారు. పోలీసులు శిక్షించడానికి కాదు, ప్రజల ప్రాణాలను కాపాడేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ అవగాహనా సదస్సులో రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు తక్షణ ప్రాథమిక చికిత్సలో భాగంగా డాక్టర్ ద్వారా సీపీఆర్ పై అవగాహన కల్పించబడింది. ప్రమాదరహిత ప్రయాణానికి ప్రతి ఒక్కరం కృషి చేస్తామని పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్?బి డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివారెడ్డి, టు టౌన్ సీఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్?బి సీఐ రాము, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, టు టౌన్ ఎస్ఐ సైదులు, రూరల్ ఎస్?ఐ సైదా బాబు,ఆర్టీసీ డియం డీటీఆర్?బీ రిటైర్డ్ సీఐ అంజయ్య తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.



## ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, ఆటోమేషన్ పై శిక్షణ

**పటాన్చెరు జనవరి 20ప్రభాత సూర్య:** మండలం లోనిగీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో జనవరి 19 నుంచి 23 వరకు 'ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, ఆటోమేషన్' పై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో అధ్యాపకులు, విద్యార్థులు వాస్తవ-ప్రపంచ సెన్సార్ ఇంటర్ ఫేసింగ్ ను ఆచరణాత్మకంగా నేర్చుకుంటున్నారు. స్మార్ట్ ఎనర్జీ మానిటరింగ్ సిస్టమ్స్, ఇండస్ట్రియల్ గేట్ వే సొల్యూషన్స్ వంటి అప్లికేషన్లను అభివృద్ధి చేయడంలో ఈ నైపుణ్యాలను ఉపయోగిస్తారు. అంతేగాక, జాతీయ విద్యా విధానం 2023కు అనుగుణంగా పాఠ్యాంశాలను మెరుగుపరచడం, ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, ఆవిష్కరణలపై నైపుణ్యం-ఆధారిత విద్యకు ఈ శిక్షణ ఉపకరించనుంది. బెంగళూరులోని పైటెక్ టెక్నికల్ మేనేజర్ గోపాల్, ఎంబెడెడ్ సాఫ్ట్ వేర్ డెవలపర్ హరీష్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, ఈఈసీఈ అధ్యాపకులు, విద్యార్థులు ఇందులో చురుకుగా పాల్గొంటున్నారు. పైటెక్ డైరెక్టర్ అరుణ్ కుమార్ సింగ్, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి పర్యవేక్షణలో, డాక్టర్ పి.వి. రామకృష్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్చెరు జనవరి 20 ప్రభాత సూర్య:** మండలం లోని మత సామరస్యానికి ప్రతీకగా ఉర్సు ఉత్సవాలు నిలుస్తున్నాయనీ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి పటాన్చెరు డివిజన్ పరిధిలోని హజ్రత్ మురాద్ అలీ షా దర్గా లో నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు లియాకత్ అలీ, మొయిన్ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## జాతీయ, రాష్ట్ర రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపుకు తార ఎన్సిసి విద్యార్థులు











**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 20:** కేంద్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ రిపబ్లిక్ పరేడ్ కు ఎన్సిసి తరపున తృతీయ సంవత్సర విద్యార్థి బి.చరణ్ రాజ్ ఎంపిక కావడం జరిగిందని, అదేవిధంగా నలుగురు ఎన్సిసి క్యాడేట్లు రాష్ట్ర రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపుకు ఎంపికై అందులో పాల్గొంటున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఢిల్లీలో జాతీయ స్థాయిలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్ కు ఎన్సిసి కాండేట్ బి.చరణ్ రాజ్ బీ.బీ.ఏ. తృతీయ ఎంపికై డిసెంబర్ 26వ తేదీ నుండి జనవరి 24వ తేదీ వరకు ప్రాక్టీస్ చేయడమే కాకుండా జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొంటున్నారని, తమ కళాశాల విద్యార్థిని జాతీయస్థాయి రిపబ్లిక్ డే పరేడ్కు ఎంపిక చేసినందుకు ఎన్సిసి బటాలియన్ కమాండర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. అదేవిధంగా హైదరాబాదులో రాష్ట్రస్థాయిలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్కు తార కళాశాలకు చెందిన నలుగురు ఎన్సిసి క్యాడెట్లు కే.వైశాలి, ఎన్.దశరథ్, వీ. రుక్మిణి, ఏ.రాజేశ్వరి ఎంపిక కావడమే కాకుండా రాష్ట్రస్థాయిలో జనవరి 26న జరిగే రాష్ట్ర రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపులో పాల్గొంటున్నారని తెలిపినారు. ఈ సంవత్సరం ఎన్సీసీ ఆధ్వర్యంలో ఒక ఎన్సిసి క్యాడేట్ జాతీయస్థాయి రిపబ్లిక్ డే పరేడ్కు ,నలుగురు ఎన్సిసి క్యాడెట్లు రాష్ట్రస్థాయి రిపబ్లిక్ డే పరేడ్కు ప్రాతినిధ్యం వహించడం పట్ల కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందము, విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. తమకు ఈ అవకాశాన్ని కల్పించిన ఎన్సిసి కమాండెంట్ కు కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందము ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపినారు. తమ ఎన్సిసి క్యాడెట్లు రాష్ట్ర జాతీయస్థాయిలలో ప్రత్యేక గుర్తింపు పొందడం కళాశాలకు గర్వకారడమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.



## ప్రకాశం బజార్ లో హుడా డేట్స్, నట్స్ షాప్ ప్రారంభం: బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ పట్టణ కేంద్రంలో ప్రకాశం బజార్ తారక జ్యువెలర్స్, లైఫ్ స్టైల్ స్టీల్ ప్యాలెస్, ఓల్డ్ కలెక్టరేట్ రోడ్డులో గల మంగళవారం మాజీ నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, హుడా డేట్స్ మరియు నట్స్ షాప్ నిర్వాహకులు మహమ్మద్ సల్మాన్, ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మొదటిసారిగా హుడా డేట్స్, నట్స్ షాపు నిర్వాహకులను అభినందించారు. మారుతున్న జీవన శైలి విధానంలో ప్రస్తుత కాలం డయాబెటిస్, గుండె, మొదలైన రోగాలకు తమ శరీరాలు నిలయాలుగా మారుతున్నాయి . అందుకు భిన్నంగా పౌష్టిక ఆహార పదార్థాలను స్వీకరించినట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చు అని తెలిపారు. మంచి నాణ్యత, రుచి, మరియు తాజాగల డ్రై ఫ్రూట్స్ లో అనేక రకాల ప్రోటీన్స్, విటమిన్స్, ఐరన్, ఫైబర్ పోషకాలు పుష్కలంగా లభిస్తాయి, వాల్ నట్స్ ఒమేగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు లభిస్తాయి. ఎండు ద్రాక్ష వలన మూత్ర నాల ఆరోగ్యాన్ని కాపాడతాయి, ఈ యొక్క షాపులో డేట్స్, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, పప్పు, ఎండు ద్రాక్ష, మరియు అంజీర మొదలైన డ్రై ఫ్రూట్స్ లభించునని తెలిపారు. ఈ అవకాశం పట్టణ, గ్రామీణ ఆరోగ్య శ్రేయోభిలాషులు, కస్టమర్లు, సద్వినియోగం చేసుకొని హుడా డేట్స్, నట్స్ తో ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ ఖాజర్, మహమ్మద్ ఖయ్యూం, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో భూదాన్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### సి.సి.ఎల్. ఎ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫిరెన్స్ లో ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రకారం భుదార్ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లా నుండి 70 గ్రామాలను ఎంపిక చేసి అందులో ఎంజాయ్మెంట్ సర్వే చేయాల్సి ఉందని, అంతకంటే ముందుగా అసలు మ్యాపింగ్ లేని రాష్ట్రంలోని 373 గ్రామాల్లో ముందుగా సర్వే చేసేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఖచ్చితత్వం తో కూడిన సర్వే చేసేందుకు ఇప్పటికే కొన్ని రోవర్ పరికరాలను జిల్లాలకు కేటాయించడం జరిగిందని వాటిపై సర్వేయర్లకు పూర్తి శిక్షణ ఇవ్వాలన్నారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని 15 మండలాల్లోని 70 గ్రామాల్లో ఎంజైమెంట్ సర్వే నిర్వహించేందుకు ఇప్పటి వరకు 3 రోవర్స్ యంత్రాలను పంపడం జరిగిందనీ వాటిపై సర్వేయర్లకు శిక్షణ సైతం ఇవ్వడం జరిగిందన్నారు. మ్యాపింగ్ లేని 373 గ్రామాల జాబితాలో వనపర్తి జిల్లా లేనందున పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టే 70 గ్రామాల్లో ఎంజాయ్మెంట్ సర్వే ప్రభుత్వ ఆదేశాల మేరకు షెడ్యూల్ వచ్చినపుడు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎ.డి.సర్వే ల్యాండ్ పి. శ్రీనివాస్, ఎస్.డి.యం శిల్ప, సి సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలి: హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి20:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం సిరిపురం గ్రామంలో మంగళ వారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి ద్విచక్ర వాహన దారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు.ప్రమాదాలు జరగకుండా ఉండడానికి గ్రామపరిదిలోని మూల మలుపు దగ్గర ఉన్న చెట్ల పొదలు జెసిబి సహాయంతో తొలగించినట్లు ఎస్సే శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి కి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం మాజీ సర్పంచ్ నరేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గిరిజన గళం - ప్రజా పోరాటం

**మిర్యాలగూడ/ ప్రభాత సూర్య:** రాజకీయాల్లోకి నిస్వార్థంగా అడుగుపెట్టి, విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై గళమెత్తిన యువ నాయకుడు దినేష్ నాయక్. నేడు పెద్దవూర మండల జెడ్పిటిసి స్థానం ఎస్టీ రిజర్వేషన్ కావడంతో, ప్రజల ఆకాంక్ష మేరకు ఆయన ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, సేవా గుణం ఉన్న దినేష్ నాయక్ రాకతో మండల రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. విద్యార్థి ఉద్యమం నుండి కాంగ్రెస్ పార్టీ వరకు.. దినేష్ నాయక్ ప్రస్థానం 2007లో ఎన్. ఎస్.యూ.ఐ ద్వారా ప్రారంభమైంది. అప్పట్లోనే పెద్దవూర మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి యువతను ఏకం చేశారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిది. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఏకంగా 41 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టి తన నిబద్ధతను చాటుకున్నారు. ఆయన పోరాట పటిమను గుర్తించిన గిరిజన విద్యార్థి సమాఖ్య వ్యవస్థాపకులు వడిత్య శంకర్ నాయక్, దినేష్? నాయక్ ను జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఆ తర్వాత ఆయన సేవలను గుర్తించిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, 2012లో ఆయనను కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో పార్టీలో మరింత చురుగ్గా పనిచేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో జడ్పిటిసి అభ్యర్థిగా పోటీలో అబ్బిడి కృష్ణారెడ్డి గెలుపులో కీలకంగా పని చేశారు. ప్రస్తుతం జర్నలిస్టుగా ప్రజా సమస్యల పై రాజీలేని పోరాటం చేస్తున్నారు.

**సామాజిక సేవ - రాజీలేని పోరాటాలు:** దినేష్ నాయక్ కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, ఒక సామాజిక కార్యకర్తగా అనేక విజయాలు సాధించారు

**రిజర్వేషన్ల పోరాటం:** గిరిజన రిజర్వేషన్ల కోసం రాష్ట్ర స్థాయిలో అనేక ఉద్యమాలు చేశారు.

**ప్రజా సమస్యలు:** నిరుద్యోగులకు వివిధ ప్రవేట్ ఎంప్లాయిమెంట్, వికలాంగులు, ఒంటరి మహిళల పెన్షన్ల కోసం అధికారులతో పోరాడి వారికి న్యాయం చేకూర్చారు. నిరంతరం ప్రజా సమస్యలు జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు సమస్యలు తీరుస్తున్నారు.

**విద్యా సేవ:** పరీక్షల సమయంలో పేద విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేస్తూ విద్యార్థి లోకానికి అండగా నిలుస్తున్నారు.

**ఆర్థిక సాయం:** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు తన వంతుగా తక్షణ ఆర్థిక సహాయం అందిస్తూ పెద్ద మనసు చాటుకుంటున్నారు.

**మౌలిక వసతులు:** గిరిజన తండాల్లోని సమస్యలు, హాస్టళ్లలోని వసతుల లేమిపై అధికారులను నిలదీస్తూ నిరంతరం ప్రజల మధ్యే ఉంటున్నారు. జెడ్పిటిసి అభ్యర్థిగా పెరుగుతున్న మద్దతు... ప్రస్తుతం గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న దినేష్ నాయక్, పెద్దవూర మండల జెడ్పిటిసి స్థానం ఎస్టీ రిజర్వేషన్ కావడంతో పోటీకి సిద్ధమయ్యారు. గత నెల రోజులుగా మండలంలోని అన్ని పార్టీల ముఖ్య నేతలను కలుస్తూ మద్దతు కోరుతున్నారు. ఇటీవల బుసిరెడ్డి సోషల్ ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిని దినేష్ నాయక్ కలవగా, ఆయన పూర్తి మద్దతు ప్రకటించారు. కొద్దిరోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి నీ కూడా కలిశారు. గ్రామాలలో, తండాలలో తాజా మాజీ సర్పంచులను ఉపసర్పంచులను ప్రతినిధులను కలిసి మద్దతు కోరుతున్నారు. గత సర్పంచ్ ఎన్నికల్లోనూ కీలక పాత్ర పోషించిన దినేష్?కు, ప్రస్తుతం సోషల్ మీడియాలోనూ విపరీతమైన ఆదరణ లభిస్తోంది. "మార్పు కావాలి - దినేష్ నాయక్ రావాలి" అంటూ యువత కోరుతున్నారు. ఒకవైపు టీవీ ఛానల్ ప్రతినిధిగా ఉంటూనే, మరోవైపు ప్రజా సమస్యలపై పోరాడుతున్న దినేష్ నాయక్.. జెడ్పిటిసిగా గెలిస్తే మండలం మరింత అభివృద్ధి చెందుతుందని స్థానికులు భావిస్తున్నారు. మరి ఈ యువనేతకు ప్రజలు ఏ రకమైన తీర్పు ఇస్తారో వేచి చూడాలి.

జెడ్పిటిసి రేసులో యువనేత దినేష్ నాయక్"

జెడ్పిటిసి రేసులో గిరిజన హక్కుల పోరాట యోధుడు 'దినేష్ నాయక్'

సామాజిక సేవ - రాజీలేని పోరాటాలు..!

కష్టాల్లో ఉన్న పేదలకు ఆర్థిక సాయం

గ్రామాలలో, తండాలలో ప్రజలు, యువకులు సంపూర్ణ మద్దతు

పెద్దవూర మండల జడ్పిటిసి గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న దినేష్ నాయక్





## రహదారి బద్రతే జీవితానికి రక్షణ





### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో పోలీసు, జాతీయ రహదారుల విభాగం, పోలీసు వైద్య, ఆరోగ్య, పీఆర్ తదితర శాఖల అధికారులతో రహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితోపాటు జిల్లా ఎస్పీ సునీత రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు రోడ్డు ప్రమాదాలు వాటిని నివారించే క్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న భద్రత అంశాలపై మరింతగా దృష్టి సారించాలని ఆదేశించారు. జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలని, రహదారులు నిర్మాణాలు, మరమ్మతు చేపట్టే సందర్భంలో స్టాండర్డ్ ఆపరేషన్స్, ప్రొసీజర్కు అనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలోని జాతీయ రహదారులపై ప్రమాదకరమైన ప్రాంతాలను గుర్తించి అట్టి ప్రాంతాలను జాతీయ రహదారుల విభాగం అధికారులతో పాటు, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి సందర్శించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.

పెబ్బేరు హైవే పైన మోడల్ స్కూల్ వద్ద, రంగాపురం గ్రామం వద్ద అధిక ప్రమాదాలకు ఆస్కారం ఉన్న నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు కొత్తకోట హైవే పైన ముమ్మాళ్లపల్లె, అమడబాకుల, పాలెం స్టేజీల వద్ద రోడ్ క్రాసింగ్ ప్రమాదకరంగా ఉందని ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా హైమాస్ట్ లైటింగ్, రాంబుల్ స్ట్రిప్స్, బ్లింకర్స్ లైట్స్, సైన్ బోర్డ్స్, వేసి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో అండర్పాస్ నిర్మాణం చేపట్టడానికి గల అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రమాదకర ప్రాంతాలను పోలీసులు అధికారులతో కలిసి సంయుక్తంగా విజిట్ చేసి ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే క్షతగాత్రులను ఆసుపత్రులకు తీసుకెళ్లే వ్యవస్థపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రమాద ప్రాంతానికి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు ప్రైవేటు లో కూడా ఏవైనా ఆసుపత్రులు అందుబాటులో ఉండేలా పరిశీలించాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. అత్యవసర పరిస్థితిలో వనపర్తి తీసుకురావడానికి సమయం పడుతుంది కాబట్టి ప్రాణాలను కాపాడేందుకు దగ్గర్లోని ఆసుపత్రుల్లో గల అవకాశాలను పరిశీలించాలన్నారు. వనపర్తి పట్టణంలో ప్రధానంగా ఇబ్బందిగా ఉన్న కూడళ్ళలో రోడ్లపై వేగాన్ని కట్టడి చేసేందుకు రాంబల్ స్ట్రిప్స్ వేయడంతోపాటు ప్రమాదాలను నివారించడానికి మిర్రర్స్ కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాజపేట గ్రామంలో పాఠశాల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆత్మకూరులో చెరువు కట్టపై లైటింగ్ తో పాటు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రమాద హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. మదనాపురం బ్రిడ్జి అప్రోచ్ పనులు పూర్తి చేసి బ్రిడ్జిని వినియోగంలోకి తేవాలన్నారు.జిల్లాలో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతు చేపట్టాలన్నారు.

**ట్రాఫిక్ రూల్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

జిల్లాలో రవాణా, పోలీసు శాఖ అధికారులు ట్రాఫిక్ రూల్స్ అమలుపై పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని కాబట్టి తప్పకుండా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెల్మెట్ ధరించని పక్షంలో జరిమానాలు విధించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బీ అధికారి దేశ్యా నాయక్, డి సీ ఆర్ బీ డిఎస్పీ బాలాజీ నాయక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆవంచ గ్రామంలో నర్సాపూర్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి20:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఆవంచ గ్రామంలో మంగళవారం నర్సాపూర్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని11 కేవీ విద్యుత్ లైన్లను ఇళ్లపై ఉన్న లైన్లను వెంటనే పరిష్కరిస్తామని ఏ డి ఈ రమణా రెడ్డి అన్నారు.గ్రామంలో ఎక్కువ లోడ్ ఉండడం తో 11 కేవీ ట్రాన్స్ఫార్మర్లు తీసివేసి 25 కేవీ ట్రాన్స్ ఫార్మర్ల ను మారుస్తామని ఏ డి ఈ రమణా రెడ్డి హామీ ఇచ్చారు.చెడిపోయిన కండక్టర్ వైర్లను తొలగించి కొత్త వైర్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్రవంతి కర్ణాకర్, ఏ ఈ రామ్మూర్తి,లైన్ ఇన్స్పెక్టర్ శివరాం,ఉస్మాన్, లైన్ మెన్ భాస్కర్, ఈ ఎల్ ఎం వేణుగోపాల్ స్వామి,ఆంజనేయులు,గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేశం,వార్డు సభ్యులు మహమ్మద్ కరీం,గ్రామస్తులు శ్రీ పాల్ రెడ్డి,చిగురు సత్యనారాయణ,నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో చరిత్ర సృష్టించిన సాందీప్ విద్యా కుసుమాలు

### శ్రీగాను తుల సత్యనారాయణ



**నల్గొండ- ప్రభాత సూర్య :** ప్రతిష్టాత్మకమైన ప్రపంచ స్థాయి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలో నల్గొండ పట్టణంలోని ప్రముఖ పాఠశాల సందీప్ హై స్కూల్ నుండి 41 మంది విద్యార్థులు రెండవ దశకు ఎంపిక కాబడి చరిత్ర సృష్టించారు. పోటి ఫలితాలను ఉద్దేశించి సాందీప్ పాఠశాల వ్యవకర్త శ్రీ గాను తుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యార్థులు ఆంగ్లభాషపై పూర్తి పట్టు సాధించి పాఠ్యపుస్తకాలే కాకుండా 21వ శతాబ్దానికి కావలసిన వ్యాకరణము మంచి అవగాహన మరియు భాష పరిజ్ఞానం గల ఉత్తమ బోధనతో ఈ విజయం సాధించారని, రెండవ దశకు చేరుకున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రెండవ దశకు అర్హత సాధించిన విద్యార్థులను వారికి సహకరించిన ఉపాధ్యాయులను సత్యనారాయణ రెడ్డి అభినందించారు.

# మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత





మహిళల్ని ప్రోత్సహించాలి

జిల్లాలో మహిళా పెట్రోల్ బంక్ కోసం స్థల సేకరణ జరుగుతుంది.

రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు లింకేజీ ద్వారా 23 వేల కోట్ల రుణాలు ఇచ్చాం.

నర్సాపూర్ మున్సిపాలిటీకి 157 మహిళా సంఘాలకు ,66,93,541 రూపాయల వడ్డీలేని రుణాల వడ్డీ డబ్బులు పంపిణీ

ఇందిరమ్మ చీరలతో మహిళలకు మరింత గౌరవం

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మహిళా శక్తి ,మహిళలకు దారి చూపిన దిశాలి

మెదక్ జిల్లా వ్యాప్తంగా 3,09,46,721 వడ్డీ లేని రుణాలకు వడ్డీ పంపిణీ చేయడం జరిగిందన్నారు.

కార్మిక ,గనుల శాఖ,జిల్లా ఇంచార్జి మంత్రి, వివేక్ వెంకటస్వామి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 20 :** ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగామెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని స్థానిక మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రి వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి కలెక్టర్ రాహుల్ రాజ్ లు ముఖ్య అతిధులు గా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కోటి మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం వివిధ అభివృద్ధి పథకాలను అమలు చేస్తు ఆర్థిక భద్రత కల్పిస్తుందన్నారుఈ కార్యక్రమం లో భాగంగా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల 157 సంఘాలకు గాను66,93,541 వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుదన్నారు.మెదక్ జిల్లా వ్యాప్తంగా 3,09,46,721 వడ్డీ లేని రుణాలకు వడ్డీ పంపిణీ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో మహిళా పెట్రోల్ బంక్ కోసం స్థల సేకరణ జరుగుతుందనీ,రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు లింకేజీ ద్వారా 23 వేల కోట్ల రుణాలు ఇచ్చాం అన్నారు.నర్సాపూర్ మున్సిపాలిటీకి 66,93,541 రూపాయల వడ్డీలేని రుణాల వడ్డీ డబ్బులు పంపిణీ చేశారు. ఇందిరమ్మ చీరలతో మహిళలకు మరింత గౌరవం కల్పిస్తూ,మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మహిళా శక్తి ,మహిళలకు దారి చూపిన దిశాలి అని కొనియాడారు.మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు వడ్డీలేని రుణాలు, బ్యాంకు అనుసంధానం, స్వయం ఉపాధి యూనిట్లు, ఇన్సూరెన్స్, ఉచిత బస్ ప్రయాణం,వనిత టీ స్టాల్, సోలార్ ప్లాంట్ , పెట్రోల్ బంక్ ఏర్పాటుకి సహకారంఅందిస్తుందన్నారు.నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళలకు 20 లక్షలవరకు వడ్డీ లేని రుణాలు అందించాలన్నారు. ఇందిరమ్మ చీరలు ప్రతి ఒక మహిళకు అందించాలన్నారు. స్వయం సహాయక మహిళా భవనం కోసం,వివిధ కమ్యూనిటీ హాల్ కోసం, మైనార్టీ శ్మశానవాటిక నిర్మాణశీ కోసం ,ఆడిటోరియం నిర్మాంకోసం, ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం రెండు కోట్ల డెబ్బై లక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం స్థలం అప్పగిస్తే నిర్మాణాలు చేయొచ్చని తెలిపారు.శాసనసభ్యుల కోటలో ఇంకా రావాల్సిన 1400 ఇందిరమ్మ ఇండ్లు పెండింగ్లో ఉన్నాయని వాటిని కేటాయించాలని విన్నవించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు,ఆర్డీ ఓ మహిపాల్ రెడ్డి ,గ్రంథాలయాల చైర్మన్ సుహాసిని రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి , మెప్మ పీడి హనుమంత్ రెడ్డి ,పట్టణ స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి మున్సిపాలిటీకి మౌలిక వసతులబలోపేతం

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా.. రూ.31.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 20:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.సంగారెడ్డి మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధిని మరింత వేగవంతం చేసే దిశగా రూ.31.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా హెచచవతీతీచండిఏ నిధులతో రూ.8 కోట్ల వ్యయంతో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు, సీడీఎంఏ నిధులతో రాజీవ్ పార్క్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్?మెంట్ పథకం కింద రూ.18.70 కోట్లతో రోడ్లు, మురుగు కాలువలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పనులు చేపట్టనున్నారు. హెచచవతీతీచండీఏ నిధులతో రూ.2 కోట్ల వ్యయంతో రాజంపేటచౌరస్తా నుండి ఫిల్టర్ బెడ్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, ఫిల్టర్ బెడ్ మరమ్మత్తుల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా మౌలిక సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, చెత్త నిర్వహణ వంటి సౌకర్యాలు బలోపేతం అయితే పట్టణాలు మరింత శుభ్రంగా, సురక్షితంగా మారుతాయని అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీని అభివృద్ధి పరంగా ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జయప్రకాశ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అడిషనల్ కలెక్టర్ పాండు, రెవిన్యూ డివిజనల్ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 20(ప్రభాత సూర్య):** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నారాయణపురం మండల కేంద్రంలో వివిధ వీధులలో ఎల్ఈడి లైట్లను ఏర్పాటు చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఈడి లైట్ల ను ఏర్పాటు చేసినందుకు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి గ్రామ ప్రజలంతా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు,వార్డు మెంబర్లు సూరపల్లి వెంకటేశ,కట్ల వనజ భాస్కరాచారి,పందుల యాదగిరి గౌడ్,చిలివేరు రమాదేవి శంకర్,బల్గూరి శివ,యూసుఫ్, సింగపంగా ప్రశాంతి రమేష్,సింగం భాస్కర్,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.




## వెల్మకన్నె.గ్రామంలోమద్యం వద్దు కుటుంబం ముద్దు బెల్ట్ షాపులను అరికట్టాలి

గట్టుపల్ ప్రభాత సూర్య జనవరి20:గట్టుపల్ మండలం వెల్మకన్నె గ్రామంలో గ్రామ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో యువకులు బెల్టు షాపులు వలన జీవితంలో ఎంతో నష్టపోతున్నారని, పచ్చని సంసారాలు బూడిద పాలు అవుతున్నాయని, వారి పిల్లల భవిష్యత్తుపై చదువులోనూ ఆర్థికంగానూ వెనుకబడిపోతున్నారని సమాజంలో వారికి తగిన ప్రాధాన్యం దక్కట్లేదని తెలియపరుస్తూ బెల్ట్ షాపులు అన్నిటిని మూసివేయాలని గ్రామ యువకులు మరియు ప్రజలు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి అవగాహన కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల స్వప్న రమేష్ ఉప సర్పంచ్ గంగనబోయిన మహేష్.రావుల ఎల్లప్ప దెందె వెంకటేశం వరికుప్పల మహేష్, భీమనపల్లి శంకర్ కంపే శ్రీశైలం భీమనపల్లి ప్రవీణ్ షేక్ నాగుల్ అబ్దుల్లా షేక్ లతీఫ్ వరికుప్పల.నరసింహ తదిపర్లు పాల్గొన్నారు



## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోస్తావము

**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణం మునుగోడు రోడ్డులో గల మంగళవారం శ్రీ అబంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా వేద పండితులతో నిర్వహించారు. ఉదయము నుంచి అన్ని క్రతువులను పూర్తి చేసి, హోమము చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమములో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి. ఎడ్ల శంకర్, గుండెబోయిన వెంకన్న యాదవ్, కమిటీ సభ్యులు అధ్యక్షులు భైరగోని రాజయ్య గ ప్రధాన కార్యదర్శి బండారు ప్రసాద్ ఉపాధ్యక్షులు శ్రీ వీరేల్లి చంద్ర శేఖర్ గారు, ఇటీకాల కృష్ణయ్య గార్లపాటి వెంకటయ్య నన్నూరి రాంరెడ్డి గారు బొడ్డుపల్లి సతీష్ నాళ్ల వెంకన్న బిజెపి నాయకులు నరాల శంకర్ కాశమ్మ లక్ష్మి ప్రసన్న మొదలుగు వారు పాల్గొన్నారు.

## నల్గొండ బ్రాంచ్ బజాజ్ గోల్డ్ లోన్

### ఇన్సూరెన్స్ చెక్కు అందజేత




**నల్గొండ ప్రభాత సూర్య:** హాలియా, మరియు అనుముల మండలాల లోని బంటువారి గూడెం గ్రామానికి చెందిన చింతకాయల కిరణ్ కుటుంబ సభ్యులకు, ఆర్.పి రోడ్ లో ఉన్న బజాజ్ గోల్డ్ లోన్ నల్గొండ బ్రాంచ్ సిబ్బంది ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసి, 50,000 రూపాయల చెక్కును మేనేజర్ మాలతి, జానయ్య, నరేష్, ప్రశాంత్ అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడారు. బజాజ్ గోల్డ్ లోన్ నల్గొండ బ్రాంచ్ లో గోల్డ్ లోన్ తీసుకుంటే కేవలం 350 రూపాయల కి 50,000 రూపాయలు కవరేజ్ గల లైఫ్ ఇన్సూరెన్స్ ఉందని. కస్టమర్ కి ఏదైనా కారణం వలన మరణం ఆక్సిడెంట్ ప్రమాదం జరిగిన లేదా అనారోగ్యం మరణించిన మా బజాజ్ గోల్డ్ లోన్ లో ఇన్సూరెన్స్ కవరేజ్ మొత్తం లోన్ లో కానీ నామినీకి గాని క్లెయిమ్ సెటిల్ అవుతుందని" తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యం, పోషణ,విద్యకు పునాదులు

### రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**యాదగిరిగుట్ట,జనవరి 20. ప్రభాత సూర్య:** అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యం, పోషణ,విద్యకు పునాదిగా నిలుస్తాయని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన అంగన్వాడి భవనాలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి అన్నారు.మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో సైదాపురం 1, సైదాపురం 2 అంగన్వాడీ కేంద్రాల భవనాలు ఎస్డిఎఫ్, డీయంఫ్ నిధులతో ఒక్కొక్క కేంద్రానికి 15 లక్షల చొప్పున భవనాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఆధునిక సదుపాయాలతో నిర్మించిన ఈ నూతన భవనాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్దే లక్ష్యంగా భవనాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.అంగన్వాడి వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన నూతన భవనంలో మంత్రి చిన్నారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు,అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విశ్వకర్మలకు ఆదర్శం ప్రొపెసర్, జయశంకర్- - పంతంగి రజిని నాగవాచారి

### రానున్న మున్సిపల్ ఎన్నికల్లో విశ్వకర్మలకు చోటు కల్పించాలి

**చిట్యాల, జనవరి 20(ప్రభాత సూర్య):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో విశ్వకర్మలకు చోటు కల్పించాలని చిట్యాల మండలం సుంకెనపల్లి వార్డు మెంబర్ పంతంగి రజిని నాగవాచారి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పట్టణీకరణ, యంత్రీకీకరణ లో నిరాదరణకు గురవుతూ, అధికంగా నష్టపోతున్న విశ్వకర్మ చేతివృత్తి పనివారలను ప్రభుత్వాలు పట్టించుకోవడంలో విఫలం అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సిద్దాంత కర్త ప్రో, జయశంకర్, మలి దశ తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతా చారి సూర్తితో విశ్వకర్మలు తెలంగాణ అభివృద్ధిలో భాగం పంచుకుంటున్నారు,ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వకర్మలకు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విశ్వకర్మలకు 50 ఏళ్ల నిండిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. వడ్రంగి పని చేసుకునే విశ్వకర్మలకు,చేతి వృత్తుల వారికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. విశ్వకర్మలు ప్రభుత్వానికి ఎల్లవేళలా అండగా ఉంటారని ఆయన తెలిపారు. వృత్తి పనిచేసుకునే విశ్వకర్మలకు ప్రభుత్వం సబ్సిడీతో పనిముట్ల లను అందించాలని ఆయన కోరారు.

## మహిళలకు అండ ఐద్వా జెండా



**భువనగిరి, జనవరి 20(ప్రభాత సూర్య):** మహిళల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ మహిళలకు అండగా ఉంటూ ముందుండి పోరాడుతుంది అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) అని మండల అధ్యక్ష, కార్యదర్శులు రాసాల నిర్మల, కొండమడుగు నాగమణి తెలియజేసినారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన ఐద్వా ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా హైదరాబాదులో జరుగుతున్న బహిరంగ సభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ నాటు వేస్తున్న వ్యవసాయ కూలీ మహిళల దగ్గర ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల, నాగమణి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం కోసం, విద్య కూడా మహిళలకు అందించాలని, బాల్య వివాహాలు నిషేధించాలని, పురుషులతో పాటు స్త్రీలకు ఆస్తి హక్కు ఉండాలని, వరకట్నం వేధింపుల నిరోధక చట్టం ఉండాలని, గృహహింస నిరోధక చట్టం ఉండాలని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం ఉండాలని, మహిళా కమిషన్లు ఏర్పాటు చేయాలని పోరాడి విజయము సాధించింది ఐద్వా అని వారు తెలిపారు. మహిళల సమస్యలే సంఘం సమస్యలుగా భావించి వారి తరఫున నిరంతరం పోరాడుతున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా మహాసభలు హైదరాబాద్ పట్టణంలో మొదటిసారిగా ఈనెల 25 నుంచి 28 వరకు జరుగుతున్న సందర్భంగా ప్రారంభం రోజైన 25వ తేదీన భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ సభలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్మల, నాగమణి కోరినారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు అనంపట్ల బాలమణి, గ్రామానికి సంబంధించిన మహిళలు రాసాల ధనమ్మ, రాసాల మమత, కోయగూరి హంసమ్మ, చిక్కుల పుష్పమ్మ, చిక్కుల భారతమ్మ, కావిడి లక్ష్మి, కావిడి భారతమ్మ, గంగ బోయిన భాగ్యమ్మ, మచ్చ ఈశ్వరమ్మ, బోదాసు సత్తమ్మ, ఎనబోయిన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వట్టిపల్లి శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు







**మర్రిగూడ జనవరి 20 ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలంలో వట్టిపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వ రా దేవాలయం నందు, ఈ నెల 24 నుండి 26 వరకు జరగనున్న జాతర మహోత్సవాలలో భాగంగా నూతన సర్పంచ్ సిరసవాడ బిక్షమయ్య గారి అద్వర్యం లో ఈ రోజు గుట్ట పరిసర ప్రాంతం లో పేరుకపోయిన చెట్లను, ముళ్ల పోదలను డోజర్ సహాయంతో శుభ్రపరిచారు, జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా, గ్రామంలో రోడ్ల కు ఇరువైపులా పేరుకుపోయిన ముళ్ల పోదలను తోలగించి వట్టిపల్లి నుండి భీమనపల్లి తోవ్వలో రోడ్డు కి ఇరువైపులా కరెంటు తీగల కు ఇబ్బందిగా ఉన్న చేట్ల పంగలను జేసీబీ సహాయం తో తోలగించి శుభ్రం చేయడం జరిగింది. గ్రామ అభివృద్ధి చేయడమే లక్ష్యం అని సర్పంచ్ ప్రజల అందరు సహకారంతో గ్రామ అభివృద్ధి బాటలు వేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు

# ప్రతి నియోజకవర్గంలో మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం
- స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాల పంపిణీ..
- రాష్ట్ర రోడ్లు,భవనాలు శాఖ,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు







**యాదగిరిగుట్ట, జనవరి 20. (ప్రభాత సూర్య) :** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా... మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలు యాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మి నరసింహా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గల స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.98,23,458 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని ప్రవేశ పెట్టిందని రాష్ట్రంలో 265 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణం చేసినట్లు అందుకు గాను ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ధనిక కుటుంబ సభ్యులు ఏ బియ్యం అయితే తింటున్నారో అవే సన్న బియ్యం ప్రతి పేద ప్రజలు కడుపు నిండా అన్నం తినాలనే లక్ష్యంతో మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో అర్హులైన 16,152 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలు ఆర్థికంగా , బలోపేతం చేయడం కోసం పెట్రోల్ బంకులు కూడా మహిళల పేరున ఇస్తున్నామన్నారు.ప్రతి పేద వారు సొంత ఇంట్లో ఉండాలనే గొప్ప లక్ష్యంతో ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. యాదగిరిగుట్ట తో పాటు యాదగిరిగుట్ట టౌన్ కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందుకోసం 100 కోట్లతో యాదగిరిగుట్టలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. కొత్తగా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. యాదగిరిగుట్టలో 210 కోట్ల వ్యయ తో చేపట్టిన పైప్ లైన్ పనులు త్వరలో పూర్తి కావొస్తున్నందున ప్రతి ఇంటికి గోదారి జలాలు అందుతాయన్నారు. గంధమల్ల రిజర్వాయర్ ప్రాజెక్ట్ పూర్తి అయితే పరిసర ప్రాంతాలకు , రైతులకు లక్ష ఎకరాలకు సాగు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజాపాలన ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని, అందులో భాగంగానే వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రతి ఆడ బిడ్డకు పుట్టింటి సారెగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.18 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.త్వరలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని, అభివృద్ధి పథంలో యాదగిరిగుట్టను ముందంజలో ఉండాలన్నారు. అనంతరం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కు గాను వివిధ బ్యాంకులు, శ్రీనిధి వారి సహకారంతో 87 సంఘాలకు రూ.12,73,00,000 బ్యాంకు లింకేజి చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు,స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ పాండు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 20:** రంజాన్ పండుగను జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు అన్నారు.మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో 2026 రంజాన్ పండుగ ఏర్పాట్లపై ముస్లిం మైనారిటీ పెద్దలు, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, సివిల్ సప్లై, వైద్య, విద్యుత్ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్లు పాండు, ఆర్.డి. మాధురి లు సమీక్షాసమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండుగను మంచి వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం,ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా పట్టణాలు, మండలాల్లోని మసీదులు, ఈద్గాలకు వెళ్లే దెబ్బతిన్న అప్రోచ్ రోడ్లను మరమ్మతు చేయాలని, మసీదుల పరిసరాల్లో వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు సక్రమంగా పనిచేసేలా చూడాలని సూచించారు. ఈద్గాల వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టి, అదనపు చెత్త బిన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మసీదుల చుట్టుపక్కల చెత్త సమస్య, వీధి కుక్కల బెడద నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు పక్కన వ్యాపారులకు ప్రత్యేక ప్లాస్టిక్ చెత్త సంచులు అందించాలని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు నిఘా పెంచి శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని పోలీస్ శాఖను ఆదేశించారు.పండుగ మాసంలో నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని, లో ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చోట మొబైల్ ట్రాన్స్?ఫార్మర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. దీన్?దార్?ఖాన్ మసీదు సంగారెడ్డి, జామియా మసీదు జహీరాబాద్, మసీదు-ఇ-అజీజియా నారాయణఖేడ్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. డిమాండ్?కు అనుగుణంగా గ్యాస్ రీఫిల్స్ సరఫరా చేయాలని, అవసరాన్ని బట్టి అదనపు పాల సరఫరా కల్పించాలని సివిల్ సప్లై శాఖను సూచించారు. అలాగే రంజాన్ సందర్భంగా వైద్య సిబ్బంది, అంబులెన్స్?లు అందుబాటులో ఉంచి 24/7 అత్యవసర వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.పండుగ రోజున పెద్ద సంఖ్యలో భక్తులు ప్రార్థనలకు హాజరవుతారని పేర్కొన్న అదనపు కలెక్టర్, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు.సంగారెడ్డి జిల్లాలో ప్రతి ఏటా రంజాన్ పండుగ సందర్భంగా అధికారులు చేపడుతున్న ఏర్పాట్లపై ముస్లిం మైనారిటీ కమిటీ పెద్దలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని తాము చేపట్టనున్న ఏర్పాట్ల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి విశాలాక్షి, జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారిని బాల సరోజ, ఎడి ఎలక్ట్రిసిటీ లక్ష్మణ్, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, మున్సిపల్ కమిషనర్లు, వైద్యశాఖ అధికారులు, ముస్లిం సమాజ పెద్దలు మొహమ్మద్ తాహిర్,అలీషా, మొహమ్మద్ షఫీ, మొహమ్మద్ మహబూబ్, సయ్యద్ కమురుద్దీన్, మొహమ్మద్ జావిద్, వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులు మొహమ్మద్ యాకూబ్, షేక్ షఫీ, మొహమ్మద్ తాహిర్ ఫషా, మొహమ్మద్ నవాజ్, మొహమ్మద్ అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**గుంతకల్లు, జనవరి 20(ప్రభాత సూర్య):** కోరిన కోర్కెలు తీర్చే భక్తుల ఇల వేల్పుగా విరాజిల్లు తున్న ముత్యాలమ్మ తల్లికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగా రాజు వేకువ జామున అమ్మవారిని ప్రత్యేక ఆలంకరణ చేశారు. పలు గ్రామాల నుంచి భక్తు లు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు స్వామివారికి మొక్కులు నెరవేర్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి మాట్లాడుతూ.. ఆది, మంగళ, శుక్రవారాల్లో ముత్యాలమ్మవ్వ వారికి భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం నుంచి రావాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలు ఇప్పుడు రాష్ట్ర పారిశ్రామిక ప్రతిష్టను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వేదిక 2026 దావోస్ సదస్సు మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో, మద్యం తయారీ పరిశ్రమల సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశాయి.

## మద్యం డబ్బులు చెల్లించండి

# డిస్టలరీస్ వార్నింగ్



తెలంగాణ ప్రభుత్వం నుంచి రావాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలు ఇప్పుడు రాష్ట్ర పారిశ్రామిక ప్రతిష్టను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వేదిక 2026 దావోస్ సదస్సు మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో, మద్యం తయారీ పరిశ్రమల సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశాయి. సుమారు రూ. 3,900 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించకపోతే, రాష్ట్రానికి వచ్చే కొత్త పెట్టుబడులు ఆగిపోవడమే కాకుండా, ప్రస్తుతం ఉన్న ఇన్వెస్టర్ల నమ్మకం కూడా సన్నగిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశాయి.బ్రూవర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ స్పిరిట్స్ అండ్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా , కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బెవరేజెస్ కంపెనీస్) సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశాయి. తెలంగాణ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ తమకు రూ. 3,900 కోట్లు చెల్లించాల్సి ఉందని, అందులో రూ. 900 కోట్లు ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించాయి. డియాజియో, పెర్నోడ్ రికార్డ్, యునైటెడ్ బ్రూవరీస్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఈ బకాయిల అంశంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు."రాష్ట్ర ఖజానాకు మద్యం రంగం భారీగా ఆదాయాన్ని సమకూరుస్తుంది. ఒప్పందం ప్రకారం 45 రోజుల్లో చెల్లింపులు చేయాల్సి ఉండగా, నెలల తరబడి జాప్యం చేయడం వల్ల సరఫరా గొలుసు దెబ్బతింటుంది. ఇది ఉద్యోగాలపై కూడా ప్రభావం చూపుతుంది" అని ఈ మూడు సంఘాలు పేర్కొన్నాయి.తెలంగాణలో పారిశ్రామిక పెట్టుబడులు గత ఏడాదితో పోలిస్తే సగానికి పైగా పడిపోయాయి. 2023-24లో రూ. 28,100 కోట్లుగా ఉన్న పెట్టుబడులు, 2024-25 నాటికి రూ. 13,730 కోట్లకు పడిపోవడం గమనార్హం. బకాయిల చెల్లింపులో జాప్యం కూడా ఇందుకు ఒక కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.మరోవైపు, తెలంగాణ ఎక్సైజ్ ఆదాయం గత పదేళ్లలో నాలుగు రెట్లు పెరిగింది. 2013-14లో రూ. 9,000 కోట్లుగా ఉన్న ఆదాయం, 2023-24 నాటికి రూ. 38,000 కోట్లకు చేరుకుంది. కేవలం అక్టోబర్ 2025లోనే లైసెన్స్ ఫీజుల ద్వారా ప్రభుత్వం రూ. 3,000 కోట్లు వసూలు చేసింది. ఇంత భారీ ఆదాయం వస్తున్నా, సరఫరాదారులకు బకాయిలు ఎందుకు చెల్లించడం లేదని కంపెనీలు ప్రశ్నిస్తున్నాయి."ముఖ్యమంత్రిని 2024 జూలైలో కలిసినప్పుడు మూడు నెలల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ 2025 జనవరి నాటికి మళ్లీ చెల్లింపులు ఆగిపోయాయి. ఇది చాలా క్లిష్టమైన పరిస్థితి" అని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఒక మద్యం కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో బీర్ మార్కెట్‌లో 70 శాతం వాటా కలిగిన యునైటెడ్ బ్రూవరీస్ ఇప్పటికే కు సరఫరా నిలిపివేసింది. పెరిగిన ముడిసరుకు ఖర్చులకు అనుగుణంగా ధరలు సవరించకపోవడం, పాత బకాయిలు పేరుకుపోవడంతో కార్యకలాపాలు నిర్వహించడం భారంగా మారిందని సంస్థ తెలిపింది. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకలో పన్నుల పెంపు వల్ల సేల్స్ తగ్గిన నేపథ్యంలో, మద్యం కంపెనీలకు తెలంగాణ కీలక మార్కెట్. కానీ ఇక్కడి చెల్లింపుల జాప్యం వారిని అయోమయంలో పడేస్తోంది.వెంటనే లైసెన్స్ వేలం ద్వారా వచ్చిన నిధులతో బకాయిలు చెల్లించి, ఇన్వెస్టర్లలో భరోసా నింపాలని పరిశ్రమ వర్గాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

# ప్రారంభమైన పులుల లెక్కలు...

పులుల లెక్క, మొత్తం అటవీ జీవవైవిధ్యాన్ని అంచనా వేయడానికి అటవీ శాఖ సిద్ధమైంది. ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2026ను నిర్వహించడానికి సన్నాహాలు పూర్తి చేసింది. రాష్ట్రంలో పులులు, వాటి ఆహారమైన శాఖాహార జంతువులను కూడా లెక్కిస్తారు.ఈ కార్యక్రమంలో భాగంగా 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న 3,053 అటవీ ప్రాంతాలలో క్షేత్రస్థాయి డేటా సేకరణ జరుగుతుంది. ఈ సర్వేలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్, వన్యప్రాణుల అభయారణ్యాలు, అభయారణ్యాలు, ఇతర అటవీ ప్రాంతాలు ఉంటాయి. తెలిసిన పులుల కదలిక జోన్‌లపై మాత్రమే కాకుండా.. వాటి ఆవాసాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తారు. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ, వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ లెక్కింపు జరుగుతుంది.శిక్షణ పొందిన అటవీ శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు ట్రాన్సెక్ట్ లైన్లు వేయడం ద్వారా, టైగర్ పగ్‌మార్క్‌లు, స్కాట్ నమూనాలు, స్క్రాచ్ మార్క్‌లు వంటి సంకేతాలను నమోదు చేయడం ద్వారా క్షేత్రస్థాయి సర్వేలను నిర్వహిస్తారు. అటవీ నివాస పరిస్థితులు, మానవ కార్యకలాపాల ప్రభావంపై డేటాను కూడా మొబైల్ అప్లికేషన్‌లను ఉపయోగించి సేకరిస్తారు.ఈ కార్యక్రమంలో 1,129 మంది వాలంటీర్లు నమోదు చేసుకున్నారని అధికారులు తెలిపారు. ఔఔఖీ, ఎఱ×జూూ, యానిమల్ వారియర్స్, డెక్కన్ బర్డర్స్, ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ వంటి ప్రభుత్వేతర సంస్థలు దాదాపు 430 మంది శిక్షణ పొందిన సభ్యులతో ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నాయి. అటవీ విభాగాల అవసరాల ఆధారంగా జిల్లా వారీగా వాలంటీర్లను నియమించారు. శాఖాపరమైన పర్యవేక్షణలో డేటా సేకరణలో సహాయం చేస్తారు. సేకరించిన డేటాను కెమెరా ట్రాపింగ్, శాస్త్రీయ విశ్లేషణతో కూడిన తదుపరి దశలలో పులుల సంఖ్య, ఇతర వన్యప్రాణుల స్థితిని సమగ్రంగా అంచనా వేయడానికి ఉపయోగిస్తారు.పులి అడుగులు, చెట్లకు గోకే గుర్తులు, మలం ఆధారంగా వాటి ఆచూకీ తెలుసుకుంటారు. ఇందుకోసం టెక్నాలజీని వాడుతారు. ఇప్పటిదాకా పులుల సంఖ్యపై కచ్చితమైన సమాచారం లేదు. దీంతో వాటి సంరక్షణ చర్యలు ఇబ్బందులు అయ్యేవి. తాజాగా పులుల గణనతో ఆ సమస్య తీరనుంది. రాబందును పట్టించిన జీపీఎస్మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం బహిరన్ దిబ్బ గ్రామ శివారులో ఒక రాబందు కనిపించింది. నిజానికి రాబందులు కనిపించడం అరుదు కదా. దీంతో గ్రామస్థుల్లో భయం మెదలైంది. ఆకాశం నుంచి అకస్మాత్తుగా వచ్చిన ఈ పక్షిని చూసిన జనాలు ఆలోచనల్లో పడ్డారు. ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఇక ఆ పక్షి కాళ్లకు స్టిక్కర్లు, నంబర్లు, చిన్న పరికరాలు ఉండటంతో ఆశ్చర్యంగా చూశారు.అయితే కొందరు యువకులు పరికరాలను చూసి ఏదైనా గూఢచారి పక్షి కావొచ్చు అని అనుమానం వ్యక్తం చేశారు. మరికొందరైతే గ్రామానికి ఏదైనా కీడు జరుగుతుందని కూడా మాట్లాడుకున్నారు. ఈ రాబందుకు సంబంధించిన విషయం సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. ఈ విషయం అటవీ శాఖ అధికారులకు కూడా తెలిసింది. దీంతో వారు రంగంలోకి దిగారు. దీనిపై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వికాస్ క్లారిటీ ఇచ్చారు. దేశంలో అంతరించిపోతున్న రాబందుల జాతిని కాపాడేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంరక్షణ ప్రాజెక్టును అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే.. రాబందుల కదలికలు, నివాస ప్రాంతాలు, ఆహార లభ్యత లాంటి అంశాలను అధ్యయనం చేసేందుకు వాటి కాళ్లకు జీపీఎస్ ట్రాకర్లు, గుర్తింపు ట్యాగులు అమర్చుతున్నారన్నారు. ఈ రాబందులు దేశవ్యాప్తంగా ఎక్కడ తిరిగినా.. వాటి లొకేషన్‌ను వైల్డ్ లైఫ్ అధికారులు పర్యవేక్షిస్తారన్నారు.ఈ టెక్నాలజీ ద్వారా రాబందుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన శాస్త్రీయ సమాచారం సేకరిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. రాబందుల రక్షణ అందరి బాధ్యత అని చెప్పారు. ఈ పక్షులకు హాని కలిగించినా.., పట్టుకునేందుకు ప్రయత్నించినా.. వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్థులు ఎలాంటి భయం లేకుండా రాబందును పట్టించుకోకుండా వెళ్లాలని చెప్పారు.



# ట్రాఫిక్ చక్ర బంధనం నుంచి బయటకు ఎలా...



తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో సైబర్ నేరాలను, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరాను ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రస్తుతం, ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టారు. ఆ దిశగా యువ ఐపిఎస్ అధికారులకు ఆ బాధ్యతలను అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లతో పాటు కొత్తగా రూపుదిద్దుకుంటున్న 'ఫ్యూచర్ సిటీ' పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ బదిలీల ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది.జిల్లాల్లో అదనపు ఎస్పీలుగా సమర్థవంతంగా పనిచేస్తున్న యువ అధికారులను ఎంపిక చేసి, వారికి నగరంలో ట్రాఫిక్ డిసిపిలుగా పోస్టింగులు ఇచ్చారు. ఈ బదిలీల్లో భాగంగా కొత్తగూడెం ఆపరేషన్స్ అదనపు ఎస్పీగా ఉన్న అవినాష్ కుమార్ ను హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి-1 (ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు) గానూ, ఉట్నూరు అదనపు ఎస్పీగా ఉన్న కాజల్ ను హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి-2 (గోల్కొండ, జూబ్లీహిల్స్ జోన్లు) గానూ నియమించారు. అదేవిధంగా జగిత్యాల అదనపు ఎస్పీ ఎస్. శేషాద్రిని రెడ్డిని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి-2 (కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు) బాధ్యతల్లోకి తీసుకురాగా, భువనగిరి అదనపు ఎస్పీ కనకాల రాహుల్ రెడ్డికి మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ డిసిపి-1 బాధ్యతలు అప్పగించారు.ములుగు జిల్లా ఆపరేషన్స్ అదనపు ఎస్పీగా పనిచేస్తున్న శివం ఉపాధ్యాయను ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' కమిషనరేట్ ట్రాఫిక్ డిసిపిగా నియమించడం విశేషం. రైల్వేస్ డిఐజి హోదాలో ఉన్న జి. చందనా దీప్తిని ఫ్యూచర్ సిటీ అడ్మిన్ మరియు ట్రాఫిక్ అదనపు సీపీగా నియమించగా, హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా ఉన్న బికే రాహుల్ హెగ్డేను అదే కమిషనరేట్ లో ట్రాఫిక్ డిసిపి-3 (చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్లు) గాను, సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా ఉన్న జి. రంజన్ రతన్ కుమార్ ను అక్కడే ట్రాఫిక్ డిసిపి-1 (శేర్లింగంపల్లి జోన్) గాను ప్రభుత్వం బదిలీ చేసింది.అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా వంటి అక్రమాలను అడ్డుకునేందుకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్‌లో డిఐజి గా అభిషేక్ మహంతిని నియమించారు. తద్వారా సహజ వనరుల లూటీని అరికట్టడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా కఠిన చర్యలు చేపట్టనున్నారు. మొత్తంగా చూస్తే, తాజా ఐపిఎస్ అధికారుల బదిలీల్లో అటు అనుభవానికి, ఇటు యువత ఉత్సాహానికి సమ ప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశమైంది.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో కొత్త రూల్

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్, పట్టణ అభివృద్ధిని ప్రభావితం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 10 అంతస్తులు దాటి నిర్మించే భవనాలకు టీడీఆర్ కొనుగోలు తప్పనిసరి చేసింది. చెరువులు, నదుల పరిరక్షణకు భూసేకరణను వేగవంతం చేసేందుకు ఆకర్షణీయమైన టీడీఆర్ ప్యాకేజీని ప్రకటించింది. హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని, పట్టణ అభివృద్ధిని ప్రభావితం చేసేలా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని చెరువులు, నదుల పరిరక్షణతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కోసం భూసేకరణను వేగవంతం చేసేందుకు 'టీడీఆర్' నిబంధనలను సవరిస్తూ పురపాలక శాఖ జీవో నం.16ను విడుదల చేసింది. ఈ కొత్త ఉత్తర్వులు ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించిన తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని 300 డివిజన్లకు వర్తిస్తాయి.కొత్త నిబంధనల ప్రకారం.. నగరంలో 10 అంతస్తులు దాటి నిర్మించే ప్రతి భవనానికి టీడీఆర్ కొనుగోలు తప్పనిసరి చేశారు. 11వ అంతస్తు నుంచి పై అంతస్తుల వరకు మొత్తం నిర్మాణ విస్తీర్ణంలో 10 శాతానికి సమానమైన టీడీఆర్ సర్టిఫికెట్లను బిల్డర్లు సమర్పించాల్సి ఉంటుంది. దీనివల్ల మార్కెట్?లో నిల్వ ఉన్న టీడీఆర్ బాండ్లకు విపరీతమైన డిమాండ్ పెరుగుతుంది. ఒకవేళ బిల్డర్లు తమ భూమిని ప్రభుత్వానికి ఉచితంగా అప్పగిస్తే.. వారికి సెట్‌బ్యాక్, భవన ఎత్తు నిబంధనలలో ప్రత్యేక సడలింపులు కూడా కల్పిస్తారు.చెరువులు, నదుల సమీపంలోని పట్టా భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం ఆకర్షణీయమైన ప్యాకేజీని ప్రకటించింది.

# భూభారతిలోనూ...అవే లోపాలు

ప్రభుత్వ పతనానికి ఒక ప్రధాన కారణమైన ధరణి పోర్టల్?లోని లోపాలను సరిదిద్ది, పారదర్శకమైన భూ రికార్డుల నిర్వహణ కోసం ప్రస్తుత ప్రభుత్వం భూభారతి ని ఎంతో ఆర్భాటంగా తీసుకువచ్చింది. అయితే, ఆచరణలో ఈ కొత్త వ్యవస్థ కూడా పాత రోగాలనే ప్రదర్శిస్తుండటం ఇప్పుడు రైతాంగాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. ఇటీవల జనగామ, యాదాద్రి జిల్లాల్లో వెలుగుచూసిన చలాన్ల కుంభకోణం ఈ వ్యవస్థలోని సాంకేతిక లొసుగులను బట్టబయలు చేసింది. పేరు మార్చారు కానీ, అక్రమార్కులు చొరబడే మార్గాలను మాత్రం మూసివేయలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి.భూభారతి వెబ్?సైట్?లో ఎడిట్ ఆప్షన్లను వాడుకుని నిందితులు ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల గండి కొడుతున్నారు. కేవలం సాఫ్ట్?వేర్ కోడింగ్?లో ఉన్న లోపాల వల్ల అక్రమార్కులు చలాన్ల విలువను మార్చి, ప్రభుత్వానికి తక్కువ డబ్బు చెల్లిస్తూ రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్?గా తీసుకుని వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సింది పోయి, సమస్య బయటపడినప్పుడు మాత్రమే స్పందిస్తూ అండర్ ప్లే చేస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి. లోపాలను ఆదిలోనే గుర్తించి అరికట్టడంలో ఐటీ విభాగం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది.క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. భూముల మార్పిడి, వారసత్వ సంక్రమణ, పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పుల సవరణ వంటి అంశాల్లో భూభారతి ఇంకా వేగం పుంజుకోలేదు. స్లాట్ బుకింగ్ దొరకకపోవడం, డాక్యుమెంట్లు అప్?లోడ్ కాకపోవడం వంటి సాంకేతిక సమస్యలతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ధరణిలో ఉన్న సమస్యలే ఇక్కడా కొనసాగుతున్నాయి, మాకు ఒరిగిందేమిటి అని రైతులు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ లోపించడం వల్ల మధ్యవర్తులు మళ్లీ రంగప్రవేశం చేసి రైతులను నిలువునా దోచుకుంటున్నారు.గత ఎన్నికల్లో ధరణిపై ఉన్న ప్రజా వ్యతిరేకతను బీఆరచవతీతీచస్ ప్రభుత్వం తక్కువ అంచనా వేసి భారీ మూల్యం చెల్లించుకుంది. ఇప్పుడు అదే బాటలో భూభారతి వల్ల వచ్చే ఫిర్యాదులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భూమి అనేది సగటు మనిషికి అత్యంత సెంటిమెంట్ , ఆర్థిక మూలాధారం. అక్కడ చిన్న తప్పు జరిగినా అది




పాలనపై తీవ్ర వ్యతిరేకతకు దారి తీస్తుంది. భూభారతి పట్ల పెరుగుతున్న అసంతృప్తిని ప్రభుత్వం సకాలంలో గుర్తించకపోతే, అది రాబోయే ఎన్నికల్లో ప్రస్తుత ప్రభుత్వానికి చేదు అనుభవాలను మిగిల్చే అవకాశం ఉంది.అసలు ఇలాంటి స్కాములు ఎందుకు జరుగుతున్నాయి? వ్యవస్థలో పారదర్శకత ఎక్కడ లోపిస్తోంది? అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. కేవలం ఒక పోర్టల్?ను మార్చి మరొకటి తీసుకురావడం వల్ల ప్రయోజనం ఉండదు. అది పటిష్టమైన భద్రతతో, సామాన్యుడికి అర్థమయ్యేలా ఉండాలి. అధికారులు, ఐటీ నిపుణులు నిరంతరం పర్యవేక్షించని పక్షంలో ఏ వ్యవస్థ అయినా అక్రమార్కులకు అడ్డాగా మారుతుందన్న ఆందోళన కనిపిస్తోంది.

# కాంగ్రెస్ బెదిరింపులకు తలొగ్గేది లేదు

## మాజీ మంత్రి హరీష్ రావు



**గండిపేట్, : సూర్యా ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వ బెదిరింపులకు బెదిరేది లేదని ఇలాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే తెలంగాణను సాధించుకున్నామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత హరీశ్ రావు అన్నారు. విచారణలతో తమకు జరిగే నష్టమేమి లేదని సిట్ విచారణకు బయల్దేరేముందు కోకాపేట నివాసం వద్ద మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎల్పీ ఉప నేత హరీశ్ రావు మండిపడ్డారు. పలు విషయాలపై ప్రభుత్వాన్ని ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి బామ్మర్ది బాగోతం పొద్దున బయట పెడితే సాయంత్రం నోటీసు ఇచ్చారని, తాను సిద్దిపేటలో ఉంటే రాత్రి తమ ఇంటి వద్ద సిబ్బందికి నోటీసు ఇచ్చి వెళ్లారన్నారు. చట్టాన్ని గౌరవించి తాను రాత్రి సిద్దిపేట నుంచి వచ్చి నేడు సిట్ విచారణకు వెళు_న్నానని వివరించారు. రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు నేను బయట పడనని అన్నారు. బొగ్గు స్కాం బయట పెడితే ఒక్క మంత్రి, ఒక్క కాంగ్రెస్ నాయకుడు మాట్లాడలేదన్నారు. దండుపాళ్యం ముఠా వాటాలు పంచుకోవడంలో ఎలా తన్నుకుంటున్నారో బయట పెట్టానన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల ముందు అవినీతి బండారం బయట పడితే నష్టం జరుగుతందని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. సమైక్య రాష్ట్రంలో ఉద్యమంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నాం, ఎన్నో నిర్బంధాలు ఎదుర్కున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులం, కేసీఆర్ తయారు చేసిన సైనికులం రేవంత్ రెడ్డి పిట్ట బెదిరింపులకు బయటపడమన్నారు. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి, మహిళలకు మహాలక్ష్మి ఏమైంది, అవ్వాతాతలకు రూ.4 వేల పింఛన్ ఎప్పుడు ఇస్తావు అని అడిగామన్నారు. హిల్ టీపీ, పవర్ స్కాం, భూ కుంభకోణాలు బయట పెట్టామన్నారు. నీ వాటాల విషయం ప్రజలకు అర్థమైందని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నామని వివరించారు. కృష్ణా, గోదావరి నీళ్లను ఏపీకి అప్పనంగా కట్టబెడుతూ తెలంగాణకు ద్రోహం చేస్తుంటే చూస్తూ ఊరుకోక నీ బండారం బయట పెట్టామన్నారు. అసెంబ్లీ లోపల వెలుపల నిన్ను నిలదీశామన్నారు. పంచాయతీ ఎన్నికల ముందు కేటీఆర్ మీద నోటీసులు ఇచ్చారన్నారు. మున్సిపల్ ఎన్నికల ముందు నాకు నోటీసులు ఇచ్చారన్నారు. మున్సిపల్ ఎన్నికలు ఉన్నాయని బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తారని వివరించారు. పట్టణాల్లో వడ్డీ లేని రుణాలు ఇస్తారని వివరించారు. తమకు నోటీసులు ఇచ్చి మమ్మల్ని ఎంగేజ్ చేస్తున్నాడని, బిఆర్ఎస్ ఒత్తిడి తట్టుకోలేక పోతున్నాడని తెలిపారు. సర్పంచు ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అంచనాలు తప్పాయి. 40శాతం గెలిచి విజయం సాధించిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అయినా లాభం పొందాలని కేసులు, విచారణ అంటున్నాడని తెలిపారు. రెండేళ్ల నుంచి ఇదే డ్రామా ఆడుతున్నాడని తెలిపారు. గతంలో నా మీద ఫోన్ ట్యాపింగ్ కేసు పెడితే సుప్రీం కోర్టు చెంప చెల్లుమనే తీర్పు ఇచ్చిందన్నారు. న్యాయం తమ వైపు ఉంది కాబట్టి హైకోర్టులో కూడా గెలిచామన్నారు. రెండేళ్లు గడిచింది ఇదే సీరియల్ ఎన్ని రోజులు నడుపుతావని అన్నారు. నువ్వు ఎన్ని డైవర్షన్లు చేసినా నీ బొగ్గు స్కాం, పవర్ స్కాం, హిల్ టీపీ స్కాం బయటపెడుతామన్నారు. ఆంధ్రాకు అమ్ముడు పోయిన దానిపై నిలదీస్తూనే ఉంటామన్నారు. బొగ్గు స్కాంపై నేను కిషన్ రెడ్డి గారిక లేఖ రాస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్, బిజేపీ కుమ్మక్కు అయ్యింది నిజం కాకుంటే సిబిఐ విచారణ వేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి, తన బామ్మర్ది తో కలిసి చేస్తున్న స్కాం ఎలా జరిగిందో విచారణ జరపాలన్నారు. నైనీ బ్లాక్ ఒక్కటే కాదు, అన్ని టెండర్లు రద్దు చేయాలి. సిబిఐ విచారణ జరపాలన్నారు. వెంటనే బిజేపీ స్పందించాలి. దొంగలను అరెస్టు చేయాలని, అవినీతి సొమ్మును కక్కించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సింగరేణి డబ్బుతో రేవంత్ ఫుట్ బాల్ ఆడుతున్నాడని తెలిపారు. షోకుల కోసం సింగరేణి డబ్బులు ఖర్చు చేస్తుంటే ఎందుకు కిషన్ రెడ్డి మాట్లాడినట్లు తెలిపారు. న్యాయ వ్యవస్థ మీద నమ్మకం ఉంది, నేను తప్పు చేయలేదు, కేవలం బురద జల్లే ప్రయత్నంలో భాగమిది అని అన్నారు. రాజకీయ డ్రామా ఇది, మేము భయపడం. ఎన్నిసార్లు పిలిచినా వెళ్తాం ఎక్కడికైనా వెళ్తామన్నారు. రేవంత్ రెడ్డి ఈ కేసులో నన్ను ఎంత ఇన్వాల్వ్ చేసినా సుప్రీం కోర్టు, హై కోర్టు కొట్టి వేసిందన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన నిన్ను ప్రశ్నిస్తాం. నీ అవినీతి కుంభకోణాలు భయటపెడుతామన్నారు. మూడు రోజులు ముందే ప్లాన్ వేసి, దావోస్ నుంచి వచ్చే దాకా ఈ సీరియల్ నడవాలని అటెన్షన్ డైవర్షన్ చేయాలని తెలిపారు. ఉమ్మడి మెదక్ లో నేను పోటీ చేయను ఒక కాంగ్రెస్ నేత అన్నాడని తెలిపారు. కాంగ్రెస్ పాలకులకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.



## ఘనంగా అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం 2వ వార్షికోత్సవ వేడుకలు

**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** ఖమ్మంలోని అల్లీపురం రోడ్డులో గల లక్ష్మీచంద్ర గార్డెన్స్ లో మంగళవారం నాడు అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం యొక్క రెండో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డా.గుగ్గిళ్ళ దివ్య మూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అభిమానుల సంఘ సభ్యులు కేక్ కట్ చేశారు. ఈ సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యాభివృద్ధి దానికోసం ఈ సంఘం అనేక కార్యక్రమాలు చేస్తూ వస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోటుబుక్స్ మరియు విద్యాసామగ్రి పంపిణీ చేయడం మరియు సమాజానికి ఉపయోగపడే సిమెంట్ బల్లాలు వేయించడం తమ కర్తవ్యం అని సంఘం తెలియజేసింది. గతంలో ఎంతోమంది మహనీయుల జన్మదిన కార్యక్రమాలు చేశామని సంఘ సభ్యులు తెలియజేశారు.భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేస్తామని సంఘ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బూర సైదారావు గౌడ్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు కందుల మహేష్ చౌదరి పోలీస్ వెంకన్న గౌడ్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బూర స్వరూప గౌడ్ రాష్ట్ర కోశాధికారి జూపూడి పాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాపల మడుగు వీరబాబు, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్షులు గురు లింగం నేత ఖమ్మం పట్టణ అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షులు గుండె నాగేశ్వరరావు హరినాథ్ బాబు గౌడ్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు మురికిపూడి బాబురావు కొమ్ము సద్గుణ్ పల్లపు నరసింహారావు కుక్కమూడి బాల ప్రసాద్ నరసింహారావు గుండె మనోజ్ వెంకన్న మోజెస్ తిరుపతిరావు సైదులు హలీం మహమూద్ అలీ లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధంగానే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ కేటాయింపు

### స్పష్టం చేసిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ



**మిర్యాలగూడ/ప్రభాత సూర్య :** మిర్యాలగూడ పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనం కేటాయింపుపై తలెత్తిన వివాదంపై అమిత్ నారాయణ స్పందించారు. ప్రభుత్వ నిబంధనలు, జీవో ప్రకారమే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి భవనం కేటాయించామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్ఎస్పీ భవనాన్ని సబ్ రిజిస్ట్రేషన్ శాఖకు కేటాయించామని తెలిపారు. భవనాన్ని స్వాధీనంలోకి తీసుకోవాలని ఇప్పటికే సబ్ రిజిస్ట్రార్‌కు అధికారిక ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగానే అపోహలు నెలకొన్నాయని, దీనిని త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణలో ఎటువంటి రాజకీయ లేదా వ్యక్తిగత జోక్యం ఉండదని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు సేవలందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అనవసర వివాదాలకు తావులేకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ స్పష్టం చేశారు.

## విద్యుత్ బిల్లుల సమస్యకు పరిష్కారం చూపాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్



**గండిపేట్, : సూర్యా ప్రతినిధి:** విద్యుత్ బిల్లుల సమస్యలను పరిష్కరించి ప్రజల ఇబ్బందులకు పరిష్కారం చూపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఏఈని కలిసి బైరాగిగూడ డబుల్ బెడ్ రూమ్ వాసులతో కలిసి సమస్యలను వివరించారు. ప్రధానంగా 123 డివిజన్ హైదర్షాకోట్ పరిధిలోని బైరాగిగూడ డబుల్ బెడ్ రూమ్ వాసులు పడుతున్న సమస్యలను హిమాయత్ సాగర్ సెక్షన్ ఎలక్ట్రికల్ ఏఈకి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం హరీష్ గౌడ్ మాట్లాడుతూ.. నిరుపయోగంగా ఉన్న విద్యుత్ మీటర్లకు వేలల్లో బిల్లులు రావడం గమనార్హమని వెంటనే నిరుపయోగంగా ఉన్న మీటర్లను తొలగించాలని కోరారు. నిరుపేదలందరికీ గృహ జ్యోతి వర్తింపజేసి, కరెంటు బిల్లు 0 వచ్చే విధంగా సహకరించాలన్నారు. ఆరు నెలలకు, సంవత్సరానికి ఒకసారి బిల్లులు కొట్టడం వల్ల విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని, క్రమం తప్పకుండా బిల్లులను వసూలు చేస్తే ఫైన్ లు పడకుండా ఉండి విద్యుత్ చార్జీలు ఎక్కువగా రావని వారు తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన ఏఈ సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రెసిడెంట్ చిట్టిబాబు, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, యూసఫ్, అహ్మద్, ఆరీఫ్, షంబు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### నార్సింగి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్

**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు చొరవ చూపాలని నార్సింగి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ తెలిపారు. నార్సింగి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఇన్ స్పెక్టర్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ హాట్స్పాట్ ప్రదేశమైన వైయస్సార్ స్టాచ్, నార్సింగి వద్ద రోడ్ సేఫ్టీ భద్రతలో భాగంగా ఆటో డ్రైవర్స్, టిప్పర్ డ్రైవర్స్, తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు తాగి వాహనాలు నడపడం వలన జరిగే ప్రమాదాల గురించి, తదుపరి పరిణామాల గురించి వారికి వివరించారు. అంతేకాకుండా లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, రాంగ్ రూటులో వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయవద్దన్నారు. తాగి బండి నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, కోర్టు జరిమానా అంతేకాకుండా జైలు పనిష్మెంట్, లైసెన్సు క్యాన్సిలేషన్ గురించి వారికి తెలిపారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోయినా తప్పకుండా పర్యావసనాలను భరించాల్సి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్ గౌడ్, ఏఎంవిఐ శ్రీముఖి, నార్సింగి ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.





## పూర్వ విద్యార్థులంతా కలిసి రూ.86 వేల ఆర్థిక సహాయం అందజేత

**గండిపేట్: సూర్యా ప్రతినిధి:** కలిసి చదువుకోవడమే కాదు... కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరికొకరు తోడుంటాం అని నిరూపించారు మైలార్?దేవ్?పల్లి జిల్లా పరిషత్? ఉన్నత పాఠశాల 2000--01 విద్యా సంవత్సరం పదవత తరగతి పూర్వ విద్యార్థులు. పాఠశాల విద్యను పూర్తి చేసుకోని 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇటీవల ఈ బ్యాచ్? విద్యార్థులు సిల్వర్? జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ బ్యాచ్?లో ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరం కలిసి అండగా నిలవాలని వారు తీర్మాణించుకున్నారు. తమతో కలిసి చదువుకున్న ఒక స్నేహితురాలు ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో, ఆపదలో ఉందని తెలుసుకున్న మిత్రులు వెంటనే స్పందించారు. బ్యాచ్? సభ్యులందరూ కలిసి స్వచ్ఛందంగా స్పందించి మొత్తం రూ.86 వేల రూపాయలు సేకరించారు. సేకరించిన ఈ మొత్తాన్ని మంగళవారం బాధిత స్నేహితురాలికి అందజేసి తమ దాతత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహం కేవలం చదువుకే పరిమితం కాకుండా, కష్టాల్లో ఒకరికొకరు భరోసాగా నిలిచినప్పుడే ఆ బంధానికి సార్థకరత చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 25 ఏళ్ల తర్వాత కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని వారు తెలిపారు.

## అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన ట్రావెల్స్ బస్సు

### 12మంది ప్రయాణికులకు గాయాలు

భద్రాద్రి కొత్తగూడెం: రాజమండ్రి నుంచి హైదరాబాద్ వెళుతున్న ట్రావెల్స్ స్లీపర్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గట్టుగూడెం వద్ద ఈ ప్రమాదం జరిగింది. బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కన పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో 12 మందికి గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 43 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. బస్సు అశ్వారావుపేట దాటి సుమారు 20 కిలోమీటర్లు వెళ్లిన తర్వాత గట్టుగూడెం వద్ద బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడినట్టు తెలుస్తోంది. క్షతగాత్రులను పోలీసు వాహనాలు, అంబులెన్సుల ద్వారా సమీప ఆస్పత్రికి తరలించారు. స్థానిక పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.